# కార్తిక మాసం ఏర్పాట్లపై అధికారులతో.. సమీక్ష సమావేశం



**శ్రీశైలంప్రాజెక్టు, అక్టోబర్14, ప్రభాతవార్త**

శ్రీశైలక్షేత్రంలో నవంబర్ 2నుండి డిసెంబర్ 1వరకు జరుగనున్న కార్తికమాసోత్సవాల ఏర్పాట్లపై సోమవారంనాడు శ్రీశైలదేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు అయా శాఖల అధికారులతో సన్నాహక సమావేశం పరిపాలన భవనంలోని సమావేశ మందిరంలో నిర్వహించారు ఈక్రమం లోనే భక్తుల సౌకర్యార్థం విస్తృత ఏర్పాట్లు,పాతళగంగ వద్ద పుణ్యస్నానాలకు ప్రత్యేక ఏర్పాట్లు,కార్తికమాసమంతా గర్భాలయ అభిషేకాల నిలుపుదల,కార్తికమాసంలోని సోమవారాలలో అక్షదీపోత్స వం-పుష్కరిణి హారతి,కార్తిక పౌర్ణమి రోజున పుణ్యనదీహారతి, జ్వాలతోరణం , లక్షదీపోత్స వం -పుష్కరిణీ హారతి,తదితర అంశాలపై క్షేత్రస్థాయిలో సమీక్షించారు. ఈ సందర్భంగా ఈఓ మాట్లడుతూ కార్తికమాసంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని అన్ని విభాగాలను ఆదేశించారు. ఏర్పాట్లున్ని ఈ నెల 31వ తేదినాటికంతా ఏర్పాట్లన్ని కూడా పూర్తి చేయాలని ఆదికారులను ఆదేశించారు.అదే విధంగా అన్నిశాఖల అధికారులు సమన్వయంతో విధులను నిర్వర్తించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరు డి.ఎస్పి ఆర్.రామాంజినీయాక్, శ్రీశైల మండలం సర్కిల్ ఇన్స్ పేక్టర్లు జి.ప్రసాదరావు, జి.చంద్రబాబు,అదే విధంగా దేవస్థానం డిఈఓ ఆర్.రమ ణమ్మ, ఉభయదేవాలయాల ప్రధానార్చకులు, అధ్యాపక, అన్ని విభాగాల యూనిట్ అధికారులు, పర్యవేక్షకులు,తదితరులు పాల్గొన్నారు.


# కర్నూలు । నంద్యాల వార్త

15 అక్టోబర్ , 2024 మంగళవారం పేజీలు 4


## ఎస్ఎస్ ట్యాంక్ పరిధిలో..
# చిరుత సంచారం..!?

- పాదాల అడుగులు పరిశీలించిన ఫారెస్ట్ అధికారులు
- ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తాం : డిఆర్ఓ తాహీర్



**మిడుతూరు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన మిడుతూరు సమీపంలోకి సమ్మర్ స్టోరేజి ట్యాంక్ పరిధిలో వాటర్ బెడ్ల వద్ద చిరుత సంచారం జరిగినట్లు అనవాళ్లను గుర్తించారు. విజయదశమి పండుగరోజు రాత్రి వాటర్ బెడ్‌పై చిరుత కూర్చుని ఉండగా అక్కడ విధులు నిర్వహిస్తున్న మధు అనే వ్యక్తి గుర్తించి భయాందోళతో కేకలు వేయగా చిరుత అక్కడి నుంచి నెమ్మదిగా తరలిపోయింది. మరుసటి రోజు అ ప్రాంతంలో చిరుత సంచరించినట్లు చిరుత పాదాలను బట్టి గుర్తించారు. మధు వెంటనే ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు. సోమవారం సాయంత్రం ఫారెస్ట్ గార్డ్ శ్రీనివాసులు, అటవీ సిబ్బంది గఫూర్, నాగరాజులు సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ వద్దకు చేరుకుని చిరుత పాదాల గుర్తులను సేకరించారు. దాదాపు పాదాల అడుగులు ఐదు సెంటీమీటర్ల దాకా ఉన్నట్లు గుర్తించారు. ఇటీవల అలగనూరు సమీపంలో వీపనగండ్ల బాట వద్ద చిరుత సంచారాన్ని గుర్తించినట్లు పలువురు అంటున్నారు. ఏదేమైనా చిరుత పాదాలా లేక మరో జంతువు పాదాలా అనేది గుర్తించాకే చిరుత సంచారంపై ఒక నిర్ణయానికి రావచ్చు. సమ్మర్ స్టోరేజి అవరణలో అక్కడే నివాసం ఉంటున్న నాలుగు కుక్కలు ఉండగా ఇపుడు రెండు కుక్కలు మాత్రమే సంచరిస్తున్నా యని సమ్మర్ స్టోరేజి సిబ్బంది అంటున్నారు.



మిగతా రెండు కుక్కల అచూకీ కనపడకపోవడంతో చిరుత సంచారం పై అనుమానాలు బలపడుతున్నాయి. ఈ విషయంపై డిఆర్ఓ తాహీర్ మాట్లాడుతూ సమ్మర్ స్టోరేజి పరిసరాల ప్రాంతంలో ట్రాప్ కెమెరాలు ఏర్పాటు చేస్తామని, త్వరలో సమస్య పరిష్కరిస్తామన్నారు.

# లిక్కర్ సిండికేట్..షూరూ..?

- మద్యం దుకాణాల ఏర్పాట్లలో బలవంతంగా.. సెట్‌చేస్తున్న నాయకులు...
- ప్రశాతంగా లక్కీడిప్
- షాపులు దక్కలేదంటూ తెలుగు తమ్ముళ్ళ అసంతృప్తి





**మద్యం సిండికేట్‌లు ఏర్పడుతున్నాయి. మద్యంషాపుల కేటాయింపు పూర్తి అయిన వెంటనే సిండికేట్‌లు ఏర్పాటుచేసేందుకు నాయకులు చక చకా పావులు కదిపారు. షాపు దక్కించుకున్నది తమవారైతే ఒకే. పరాయి వారైతే వెంటనే ఒత్తిడి పెట్టడం, షాపు లాగేసుకోవడమా? లేక వాటాలతో సరిపెట్టడమా, అదికాదంటే పర్సన్‌టేజీలు డిమాండ్ చేయడం. కుదరకపోతే రింగ్‌లో కలపడం చేస్తున్నారు. దుకాణాలు దక్కించుకున్న రాజకీయతరులపై నాయకుల ఒత్తిళ్లు ప్రారంభమయ్యాయి. అయితే జిల్లాలో కొన్ని ప్రాంతాల్లో మాత్రం సిండికేట్‌కు అవకాశం కలగలేదు. ఒకపార్టీ మాత్రమే బలంగా ఉంటే సిండికేట్ ఈజీ అయిపోయింది. ప్రత్యర్థి కూడ బలంగా ఉన్నచోట సిండికేట్ కుదరడం లేదు. ఏది ఏమైనా మద్యం వ్యాపారంలో మతలబులు ఒత్తిళ్లు బెదిరింపులు దాదాగిరిలు త్వరలో బయటకు వచ్చే అవకాశం ఉంది.**

**కర్నూలు అక్టోబర్ 14, ప్రభాతవార్తః** కర్నూలు జిల్లాలో 99 మద్యం షాపులకు ప్రభుత్వం 99 మద్యం షాపులకు 3046 దరఖాస్తులు వచ్చాయి. వాటి అధారంగా లక్కీడిప్ నిర్వహించారు. జిల్లా కలెక్టరు రంజిత్ బాషా, జాయింట్ కలెక్టరు డా.నవ్య అధ్వర్యంలో లక్కీడిప్ నిర్వహించారు. పారదర్శకంగా డిప్పు తీశారు. తెలుగుతమ్ముళ్ళకు 50 శాతం లోపు మాత్రమే దక్కాయి. మిగిలిన దుకాణాలు ఇతరులకు దక్కాయి. దీంతో తెలుగు తము ్మళ్లు బహిరంగంగా తమ అసంతృప్తి వెలిబుచ్చారు. ఇలా అయితే కార్యకర్తలు బతకడం చాల కష్టమని అంటూ వాపోయారు. ఏది ఏమైనా లక్కీడిప్ ముగిసింది. అదృష్టవంతులు షాపులు దక్కించుకున్నారు. 24 గంటల్లో అందుకు సంబంధించిన మొదటి వాయిదా మొత్తం చెల్లించాల్సి ఉంది. తరువాత నిర్ణిత కాలంలో దుకాణం ఏర్పాటుచేసి సరుకు కొనాల్సి ఉంది. ఈలోపు మాజీ మద్యం వ్యాపారులు రంగంలోకి దిగారు. గడిచిన ఐదు సంవత ్సరాల్లో మద్యం వ్యాపారం లేక తమ ఆదాయాలు పోగొట్టుకున్నా మన్న కసిలో ఉన్న సదరు మాజీ మద్యం వ్యాపారులు ఈ దఫా మాత్రం మద్యం వ్యాపారం పోగొట్టుకునే ఉద్దేశంలో లేరు అందుకు గాను తెలుగు తమ్ముళ్ళను ఇతరులను, ఇతర పార్టీల వారిని రాజకీయేతరులను కూడ కలిపి సిండికేట్ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఆ క్రమంలో కర్నూలు నగరంతో పాటు సమీప కోడుమూరు నియోజకవర్గాలతో పాటు పాణ్యం నియోజకవర్గంలోను సిండికేట్‌లు ఏర్పడే అవకాశం ఉందని చర్చ జరిగింది. అందుకు కారణం ఆ మూడు నియోజకవర్గాల్లో ప్రతిపక్షం బలహీనంగా ఉండడమే కారణం. ఇక పత్తికొండ, ఆలూరు ఆదోని, కోసగి నియోజక వర్గాల్లో ప్రతిపక్షనేతలు సైతం బలంగా ఉండడంతో అక్కడ సిండికేట్‌లు ఇంకా అడ్డంకులు ఉన్నట్లు తెలుసో ్తంది. రాజకీయాల్లో శాశ్వత శతృత్వం, శాశ్వత మితృత్వం ఉండడం ఉండదనే సామెతలాగ మద్యం వ్యాపారంలో ఇరుపార్టీల నాయకులు కలిసి సిండికేట్‌గా ఏర్పడే అవకాశం కూడ లేకపోదా..

• వివరాలు 2లో

## ఎన్‌డిఏ ప్రభుత్వంలో..
# గ్రామాలకు మహార్ధశ

**- ఎమ్మెల్యే పార్థసారథి**

**ఆదోని, అక్టోబరు 14, ప్రభాతవార్త**

ఎన్‌డిఏ ప్రభుత్వంలో గ్రామాలకు మహార్ధశ ఏర్పడిందని ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథి అన్నారు. సోమవారం మండల పరిధిలోని బైచిగేరి గ్రామంలో పల్లె పండుగ వారోత్స వాలు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే పార్థసారథి గ్రామసభలో పాల్గొని మాట్లాడారు. అంతకుముందు గ్రామంలో వీధివీధిన ప్రతి ఇంటికి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. అనంతరం అధికారులతో కలిసి గ్రామసభ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బైచిగేరి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల కింద గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించామన్నారు. ప్రధాని మోడీ ఆశీస్సులతో సిఎం చంద్రబాబు యొక్క ఆలోచన విధానంతో,ఉప ముఖ్యమంత్రి, గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ కృషితో ఈ ఐదేళ్ల కాలంలో గ్రామాలు అభివృద్ధి వైపు పరుగులు పెడతాయని ఎమ్మెల్యే అన్నారు. గ్రామాల అభివృద్ధికి కూటమి నాయకులంతా కలిసి సహకరిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.



## ఉష్... గప్ చుప్..
# అంతా సీక్రెట్..!

- జిల్లా డీసీసీ చైర్మన్ రేసులో కాతా రమేష్‌రెడ్డి
- కాతా కుటుంబానికి న్యాయం జరిగేనా..?

**తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీలు కలిసి మహాకూటమిగా ఏర్పడి ఆంధ్రప్రదేశ్‌లో అధికారం చేపట్టారు. వైకాపాపై భారీ విజయం సాధించిన సీఎం నారా చంద్రబాబునాయుడుకు అనుభవం ఉన్నా పరిపాలనా విధానం నిర్ణయాలు కత్తి మీద సామే.. ఏదైనా నిర్ణయం తీసుకోవాలన్నా అందరి అభిప్రాయం మేరకు సమతూకం పాటిస్తూ ముఖ్యంగా కులాల ప్రాతిపదికన పార్టీకి సేవ చేసిన విదానం ఇలా ఎన్నో పరిగణలోకి తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే నామినేటెడ్ పోస్టుల నియామకంలో సీఎం చంద్రబాబు ఆచితూచి అడుగు వేస్తున్నాడు. తీసుకోబోయే నిర్ణయాలు ముందుగా బయటకు వచ్చినా ఎదురయ్యే పరిణామాలు వాటి పరిష్కారం చేయడం అంత సులువు కాదు. అందుకే సీఎం చంద్రబాబునాయుడు నామినేటెడ్ పదవుల ఎంపికలో ఉష్ గప్ చుప్‌లా అంతా సీక్రెట్ పాటిస్తున్నారు.**



**మిడుతూరు, అక్టోబర్14, ప్రభాతవార్త;** ఉమ్మడి కర్నూలు జిల్లా డీసీసీ చైర్మన్‌పదవికి మహామహులు పోటీ పడుతున్నారు. ఎవరికి ఎవరు మద్దతు తెలుపుతారో ఆ వ్యక్తి నియామకంపై ప్రజాప్రతినిధులు సంబంధిత లెటర్లు ఇప్పటికే తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి పంపారు. జిల్లాలో బీజేపీ, జనసేన పార్టీలు ఉన్నా తెలుగుదేశం పార్టీలోనే డీసీసీ చైర్మన్ పదవిపై పోటీ నెలకొంది. దీర్ఘకాలంగా, వివాదరహితుడిగా, ప్రతిపక్షాల మన్ననలు పొంది, క్రమశిక్షణ నాయకత్వంతో జిల్లా డీసీసీ చైర్మన్ పదవి చేపట్టిన ఘనత నందికొట్కూరు నియోజకవర్గం మిడుతూరు మండలానికి చెందిన కాతా అంకిరెడ్డికి దక్కుతుంది. ఈ పదవి ఆ రోజుల్లో కాతాను వరించడం ఆషామాషీ వ్యవహారం కాదు. ఎందుకంటే మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ప్రస్తుత పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, మాజీ ఎమ్మెల్యే లబ్బి వెంకటస్వామిలను ఎమ్మెల్యేలుగా విజయం వరించడంలో కాతా అంకిరెడ్డి ప్రధాన భూమిక పోషించి గుర్తింపు పొందిన సేవలను గుర్తించే డీసీసీ పదవి కాతాకు దక్కింది. రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ, జనసేన, బీజేపీ కూటమిగా ఏర్పడి అధికారం చేపట్టారు. ఇప్పుడు నామినేటెడ్ పోస్టుల జాతర మొదలయ్యింది. ప్రస్తుతం జిల్లా డీసీసీ పదవి ఎంపిక చేయాల్సి ఉంది. కాతా అంకిరెడ్డి కుమారుడు, మండల టీడీపీ కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి జిల్లా డీసీసీ పదవి రేసులో ఉన్నాడు. కాతా అంకిరెడ్డి జీవించి ఉన్న సమయంలో కాతా రమేష్‌రెడ్డి తండ్రికి చేదోడుగా ఉంటూ ఎమ్మెల్యేల గెలుపుకు క్షేత్రస్థాయిలో అహర్నిశలు పనిచేశాడు. కాతా ఎక్కడ ఉంటే అక్కడ రమేష్‌రెడ్డి పార్టీ కోసం పని చేస్తూ తండ్రి రాజకీయ వారసత్వాన్ని, రాజకీయ అనుభవాన్ని అంది పుచ్చుకుని, వివాదరహితుడుగా, సౌమ్యుడిగా గుర్తింపు పొంది అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం రమేష్‌రెడ్డిది. గతంలో పలువురు ఎమ్మెల్యేల గెలుపుకు కృషి చేయడంతో పాటు ప్రస్తుతం నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయసూర్య గెలుపుకు తీవ్ర కృషి కాతా రమేష్‌రెడ్డి చేసిన విషయం అందరికీ తెలిసిందే.

2లో



# ఉద్యోగ కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం.. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు

- స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ నినాదాన్ని అవిష్కరించేలా కొత్త పాలసీలు
- అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్
- ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్, ఎంఎస్‌ఎంఈ, ఫుడ్‌ప్రాసెసింగ్ డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో సిఎం సమీక్ష



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 14, ప్రభాతవార్తః** ఉద్యో గ కల్పనే కూటమి ప్రభుత ్వ ప్రధాన లక్ష్యమని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకు అనుగుణంగా పారిశ్రామిక పాలసీలు ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. పారిశ్రామిక వేత్తలను పెట్టుబడుదారులను ఆకర్శించి స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్‌కు మార్గం సుగమం చేసేలా నూతన పాలసీలు ఉండాలని చంద్రబాబు అన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో ఇండస్ట్రీయల్ డెవలప్మెంట్, ఎంఎస్‌ఎంఈ, ఫుడ్‌ప్రాసెసింగ్ ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్, డ్రాఫ్ట్ పాలసీలపై అధికారులతో ముఖ్యమంత్రి సమీక్షి జరిపారు. ఈసమీక్షలో పరిశ్రమలు, వాణిజ్యం, ఫుడ్‌ప్రాసెసింగ్ శాఖ మంత్రి టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాసులు పాల్గొన్నారు. ప్రైవేట్ ఇండస్ట్రీయల్ పార్క్ పాలసీపై మరింత కసరత్తు జరగాలని ముఖ్యమంత్రి సూచించారు. 7-8 శాఖల్లో నూతన పాలసీలకు శ్రీకారం చుడుతున్న ప్రభుత్వం వీటి రూపకల్పనపై మూడు నెలలుగా కొత్త కసరత్తు చేసో ్తంది.ముఖ్యమంత్రి సూచనలు, పరిశ్రమ వర్గాల అభిప్రాయాలు, ఉత్తమ ఫలితాలు ఇచ్చిన ఇతర రా ష్ట్రాల విధానాల అధారంగా అధికారులు పాలసీలు రూపొందించి ముఖ్యమంత్రి ముందు ఉంచారు. వీటిపై ముఖ్యమంత్రి లోతుగా చర్చించి సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా సిఎం మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎస్క్రో అకౌంట్ ద్వారా పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చే అంశంలో ఆలోచనలు చేస్తున్నట్లు తెలిపారు. తద్వారా కంపెనీలు జాప్యం లేకుండా ఎస్క్రో అకౌంట్ ద్వారా ఇన్సెంటివ్‌లు దక్కుతాయని ఇది పారిశ్రామిక ప్రగతికి, ఉద్యోగ కల్పనకు దోహదం చేస్తుందని సిఎం అభి ప్రాయపడ్డారు. అమరావతిలో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటు చేయాలని సిఎం అన్నారు. రాష్ట్రంలోని ఐదు ప్రాంతాల్లో హబ్‌కు అనుబంధంగా సెంటర్ ్స ఏర్పాటు జరుగుతుందని ఒక్కోసెంటర్ ఒక్కోమల్టీనేషనల్ కంపెనీ మెంటార్‌గా ఉండేలా డిజైన్ చేయాలని సిఎం అధికారులను అదేశించారు. అక్వా, పౌల్ట్రీరంగంలో వచ్చిన విధంగా ఫుడ ప్రాసెసింగ్‌లో ఫలితాలు వచ్చేవిధానాలను అమలు చేయాలని ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ సూచించారు. పౌల్ట్రీరంగంతో పాటు పాడిపరిశ్రమ, మేకలు, గొర్రెలు పెంపకానికి ప్రాధాన్యతను ఇవ్వాలని తద్వారా ప్రజల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయన్నారు. ఎంఎస్‌ఎంఈ ఫుడ్ ప్రాసెసింగ్ రంగంలో బిసి, ఎస్సీ, ఎస్టీ మహిళా వ్యాపారవేత్తలకు అదనంగా ఐదుశాతం ఇన్సెంటివ్ ఇచ్చేలా ప్రతిపాదించాలని సిఎం సూచించారు. ఈసమీక్షలో మంత్రులు టీజీ భరత్, కొండపల్లి శ్రీనివాస్ అయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా 105 మద్యం దుఖాణాల కేటాయింపు : కలెక్టరు

**నంద్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్తప్రతినిధి**

జిల్లాలో మద్యం దుఖాణాల కేటాయింపు చాలా పారదర్శకంగా ప్రశాంతముగా ముగిసిందని కలెక్టరు రాజకుమారిఅన్నారు. సోమవారము కలెక్టరేట్‌లోని సెంటినరీ హాలులో ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ శాఖ అద్వర్యంలో నిర్వహించిన మద్యం దుఖాణాల కేటాయింపుల లక్కీ డిప్పు ప్రక్రియలో జిల్లా కలెక్టరు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ప్రొహిబాషన్ మరిచు ఎక్సైజ్ జిల్లా అదికారిరవికుమారు ఏయస్‌పి తదితరులు పాల్గొన్నారు.ఈసందర్భముగా కలెక్టరు రాజకుమారి విలేకర్లతో మాట్లాడుతూ జిల్లాలో మద్యం దుఖాణాల కేటాయింపు ప్రక్రియ సజావుగా పారదర్శక ంగా ముగిసిందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 16 నుంచి నూతన మద్యం నాలసీ విదానాన్ని అమలు చేయాలని సూచి ంచిందన్నారు. ప్రభుత్వ అదేశాల మేరకు జిల్లాలో 105 మద్యందుఖాణాల లైసన్సుకు గాను 2221 దరఖాస్తులు స్వీకరించామన్నారు. దరఖాస్తుల ద్వారా



40కోట్ల 42లక్షలు మొత్తంవసూలు అయిందన్నారు., లకి ్క డిప్పు పద్ ్ధతి ద్వారా ప్రతది ఒక్క దుఖాణానికి టోకేన్ నెంబరు కేటాయించి ఎంపిక చేయడము జరిగిందన్నారు. లక్కి డిప్ ద్వారా ఎంపికైన దుఖాణాదారులు వార్శిక ఫీజు మొత్తంలో1-6వంతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఎంపికైన వారందరికి ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ ద్వారా ప్రొవిజన్‌లైసన్సులు అందజేయడము జరుగుతుందన్నారు. ఎంపికైన వారిలో ఎవరైనా దుఖాణాదారుడు డిఫాల్ అయితే రిజర్వు1మరియు 2కు కేటాయించేందుకు ఎంపిక చేశామన్నారు

# అల్పపీడనం ప్రభావంతో అన్నదాతల్లో గుబులు

- తడిసిన మొక్కజొన్న ధాన్యం
- ఆందోళనలో రైతాంగం



**పాములపాడు, అక్టోబర్ 14, ప్రభాతవార్తః** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో అన్నదాతల్లో గుబులు రేకెత్తిస్తుంది. ఆరుగాలం కష్టించి పండించిన రైతాంగానికి పంట చేతికివచ్చిన సమయంలో వరుస అల్పపీడనాలు సంబవించడంతో రైతన్నలు తీవ్రంగా నష్టపోవాల్సి న దుస్థితి నెలకొంది. ఈఏడాది ఖరీఫ్ సీజన్‌లో మండలంలో వేల హెక్టార్‌లలో మొక్కజొన్న పంటను సాగుచేశారు. మండల పరిధిలోని వేంపెంట, పాములపాడు, భాను ముక్కల, భానకచర్ల, మిట్టకందాల, మద్దూరు, ఎర్రగూడూరు, ఇస్కాల, చెలిమిల్ల, లింగాల, రుద్రవరం, జూటూరు తదితర గ్రామాల్లో వర్షాధారం కింద, కెసి ఆయకట్టు, బోరుబావుల కింద మొక్కజొన్న పంటను రైతన్నలు లక్షలాది రూపాయల పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేస్తున్నారు. ఇలా ఉండగా కౌలు రైతుల పరిసి ్థతి మరింత దయనీయంగా మారింది. పంటకోత సమయంలో వర్షాలు భారీగా కురువ డంతో అరుబయట అరబోసిన మొక్కజొన్న ధాన్యం తడిసిపోవడంతో కర్షకులు దిగాలు చెందుతున్నారు. భారీగా పెట్టుబడులు పెట్టి పంటలను సాగుచేస్తే దిగు బడులు వచ్చాక ప్రకృతి వైపరీత్యాలు అన్నదాతలను వెంటాడుతున్నాయి. సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో ప్రతిఏటా వరుసగా అల్పపీడనాలు సంబవిస్తుండ డంతో రైతన్నల పరిస్థితి అగమ్యగో చరంగా మారింది. ప్రభుత్వం క్షే త్రస్థా యిలో అన్నదాతల స్థితిగతులను పరిశీలించి ఆదుకోవాల్సి న అవసరం ఎంతైనా ఉంది.





# పల్లె ప్రగతి కోసమే పల్లె పండుగ : మంత్రి



**నంద్యాల, అక్టోబరు 14, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కూటమి ప్రభుత ్వం వచ్చిన పిదపనే పల్లెలు అబివృద్దికి నోచుకుంటున్నాయిన పల్లెలో పచ్చదనము తేచ్చేందుకే పల్లె పండుగ కార్యక్రమానికి శ్రీకారము చుట్టామని రాష్ట్ర న్యాయ మైనార్టి సంక్షేమ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో బాగంగా సోమవారము నంద్యాల నియోజక వర్గంలోని చాపిరేవుల గ్రామంలో సిసి రోడ్డుకు శంకుస్థాపన చేశారు అనంతురము అక్కడి మహిళలు మంత్రి సమస్యల హారతులు పట్టారు వారి వినతులను మంత్రి సావదానముగా విని అన్నింటిని నెరవేర్చేందుకు మా గ్రామాలోకి వచ్చామని చెప్పారు. ఈసందర్భముగా మంత్రి మాట్లాడుతూ అక్టోబరు 14నుండి 20వ వరకు7 రోజుల పాటు జరిగే పల్లె వారోత్స వాలు నిర్వహిస్తున్నామని వాటిలో అందరూ పాల్గొనాలని పిలుపు నిచ్చారు. గ్రామాల్లోనివాసము ఉంటున్న కటుంబాలకుఏ ఏడాదికి కనీసము 100రోజుల వేతన ఉపాది మెరుగైన జీవనోపాదికల్పనే చేశామని వివరించారు.జ పల్లె పండుగ పంచాయతీ వారోత్స వాలు జరుగనున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం 15వ ఆర్థిక నిదులను విడుదల చేసిందని తెలిపారు. గత వైసిపి పాలనలో ఐదేళ పాటు గ్రామీణ ప్రాంతాలు కనీస మౌళిక సదుపాయాలకు నోచుకోక అద్వానా పరిస్థితికి చేరుకున్నాయని చెప్పారు. గ్రామాల్లో తాగునీరు విద్యుత్ రహదారులు వంటి కనీస మౌళిక సదుపాయాలకు కూడా నోచుకోకపోవడముతోప్రజలు దుర్బర పరిస్థితిలు ఎదుర్కొన్నాంరు పల్లెలకు పూర్వవైభవము తెచ్చేందుకు పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మం త్రి వివరించారు. నంద్యాల నియోజక వర్గానికి సంబందించి చాపిరేవుల గ్రామాంలో రోడ్డు కాలువలు ఇతర పనులు శంకుస్థాపనచేస్తున్నామని చెప్పారు. అగస్టు 23నిర్వహించిన గ్రామ సభల్లో గుర్తించిన పనులను త్వరితగతిన పూర్తి చేయనున్నట్లు చెప్పారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అబివృద్ది పనుల్ని చేపట్టనున్నట్లు వివరించారు.

## లిక్కర్ సిండికేట్..షురూ..?

**(మొదటి పేజీ తరువాయి ) :** ఏది ఏమైనా జిల్లాలో చాల ప్రాంతాల్లో.. సిండికేట్ ఏర్పడినట్లు చర్చ జరుగుతుంది. ఇది ఇలా ఉండగా లక్కీడిప్ ప్రాంతం నుండి రాజకీయ ఒత్తిళ్లు ప్రారంభమయ్యాయనే చర్చ జరిగింది. ఒక మాజీ టిడిపి అధ్యక్షులు లక్కీడీప్ వద్దకు వచ్చారు. ఆయన తన పేరున ఒకటి, తన కుటుంబ సభ్యుల పేరుమీద రెండు ధరఖాస్తులు వేశారు. డీప్‌లో ఆయన ఒక షాపు కూడ రాలేదు. దీంతో ఆ రెండు షాపులు దక్కించుకున్న వ్యక్తిపై అప్పటి కప్పుడే ఒత్తిడి చేసినట్లు సమాచారం. అయితే సదరు వ్యక్తి నువ్వేంత, నీ బెదిరింపు ఎంత అనే దోరణిలో లెక్కచేయలేదని సమాచారం. అతనిపై మరింత ఒత్తిడి తెచ్చేప్రయత్నాల జరుగుతున్నట్లు సమాచారం. అదే క్రమంలో కర్నూలు నగరంలో కొన్ని దుకాణాలకు సబంధించిన వారితోస్థానిక నాయకులు చర్చలు జరిపిస్తున్నట్లు తెలుసో్తంది. జిల్లాలోని ప్రతి నియోజకవర్గంలో సైతం రాజకీయ నాయకులు మద్యం దుకాణాలు పొందినవారితో చర్చలు జరుపుతున్నట్లు తెలుసో్తంది. అయితే ఎక్కడికెక్కడే వ్యాపారం సిండికేట్ చేయడంతో పాటు తమ తమ్ముళ్ళకు దుకాణాలు దక్కేందుకు చేసేందుకు పావులు కదుపుతున్నట్లు సమాచారం. ఏది ఏమైనా జిల్లాలో మద్యం వ్యాపారం గతంలో లాగా సిండికేట్‌లో సాగనుందని చెప్పవచ్చు. ఈ వ్యవహారంలో కొన్ని చోట్ల బడా నేతలు సైతం చర్చల్లో పాల్గొన్నట్లు సమాచారం. ఏది ఏమైనా దుకాణాల ఏర్పాటు సమయానికి నాయకుల చర్చలు సిండికేట్ ఏర్పాటు తదితర విషయాలపై స్పష్టత రానుంది.

## ఉష్... గప్ చుప్..అంతా సీక్రెట్..!

**(మొదటి పేజీ తరువాయి ) :** వైకాపాకు పెట్టని కోట, గతంలో భారీ మెజార్టీ ఉండి ఎందరికో రాజకీయ భవిష్యత్‌కు పునాదులు వేసిన మిడుతూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి మెజార్టీ తెప్పించడంలో కీలక పాత్ర పోషించిన ఘనత రమేష్‌రెడ్డికే దక్కుతుంది. ఇటీవల విజయవాడలో వరద సృష్టించిన బీభత్సా నికి కకావికలమైన ప్రజలకు వరద సహాయార్థం ఎమ్మెల్యే గిత్త జయసూర్యతో పాటు రమేష్‌రెడ్డి పాల్గొని సేవ చేశాడు. అంతేగాకుండా రమేష్‌రెడ్డికి డీసీసీ చైర్మన్ పదవికి మద్దతుగా నంద్యాల జిల్లా టీడీపీ అధ్యక్షుడు మల్లెల రాజశేఖర్, నంద్యాల పార్లమెంట్ టీడీపీ అధ్యక్షుడు మాండ్ర శివానందరెడ్డి, నందికొట్కూరు నియోజకవర్గ టీడీపీ అధ్యక్షుడు గౌరు వెంకటరెడ్డి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్యలు టీడీపీ పార్టీకి ఇప్పటికే మద్దతుగా లెటర్లు పంపారు. అదేవిధంగా కర్నూలు జిల్లా టీడీపీ అధ్యక్షునితోపాటు మెజారీ శాసనసభ్యుల మద్దతు ప్రకటించినట్లు తెలుస్తోంది. ఇప్పటికే కాతా రమేష్‌రెడ్డి ఉమ్మడి కర్నూలు జిల్లా మంత్రులను, ఎమ్మెల్యేలను కలిసి మద్దతు కూడగట్టారు. ఐటీడీపీలో కూడా రమేష్‌రెడ్డి పార్టీ కోసం చేసిన సేవలను పరిగణలోకి తీసుకుని గుర్తించినట్లు సమాచారం. కాతా రమేష్‌రెడ్డికి స్థానిక పీరుసాహెబ్‌పేట సహకార సొసైటీ చైర్మన్‌గా చేసిన అనుభవం కూడా ఉంది. మరి ఎందరికో రాజకీయ భవిష్యత్, పదవులు, విజయాలు వరించేందుకు కృషి చేసిన కాతా కుటుంబానికి సరైన గౌరవం దక్కేనా...? టీడీపీ పార్టీ గుర్తించి ఆ కుటుంబానికి తగిన న్యాయం చేసేనా, అని టీడీపీ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, ప్రజలు ఎదురుచూస్తున్నారు.

## మ్రెరుగైన సేవలు అందించండి

**– కూటమి నాయకులు**

**హోళగుంద, అక్టోబర్14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందకు నూతన తహసీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన సతీష్ ప్రజలకు అందుబాటులో ఉండి మెరుగైన సేవలు అందించాలని కూటమి నాయకులు వీరన్న గౌడ్, అశోక్, బసవన్నగౌడ్, పీరాసాబ్, తిమ్మారెడ్డి, వరాల వీరేష్‌లు అన్నారు. ఈ సందర్భంగా తహసీల్దార్ కార్యాలయంలో నూతన తహసీల్దార్‌ను శాలువ కప్పి పూలమాలతో సన్మానించారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలకు సమయపాలన పాటించి అందరికి అందుబాటులో ఉండి సేవలు అందిస్తానని ఆయన పేర్కొన్నారు.



## పెండింగ్ బకాయిలను వెంటనే చెల్లించాలి

**– ఎస్టీయూ ఆదోని పట్టణ నాయకులు**

**ఆదోనిలీగల్, అక్టోబర్14, ప్రభాతవార్త;** ఉద్యోగ, ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్టీయూ ఆదోని పట్టణశాఖ అధ్యక్షులు కె.రవి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నెహ్రూ మెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ మొత్తం ఉద్యోగుల దాచుకున్న డబ్బు నుంచి పీఎఫ్ లోన్‌లు, ఏపీజీఎల్ఐ ఫైనల్ పేమెంట్స్ మరియు సంపాదిత సెలవులు పెట్టిన వారికి నగదు మంజూరు చేయాలన్నారు. మెడికల్ బిల్స్ అన్నీ ఎన్ క్యాష్ చేయడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని, న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలను అత్యవసరాలకు అందకుంఆ సంవత్సరాల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. అలాగే ఎస్టీయూ ఆదోని సీనియర్ నాయకుడు లోక్యానాయక్ మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు 30 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఎస్టీయూ రాష్ట్ర సహాధ్యక్షులు సి.నాగరాజు మాట్లాడుతూఊ మున్సిపల్ ఉపాధ్యాయుల యొక్క సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. బోధనకు ఆటంకం కలిగి ఉన్న యాప్‌లను రద్దు చేయాలని, సిఫారసు బదిలీలను ఆపాలన్నారు. ఈ సమావేశంలో ఎస్టీయూ రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్రయాదవ్, ఎస్టీయూ సీనియర్ నాయకులు ప్రహ్లాద, సుధాకర్‌బాబు, ఖలీల్, జుబీర్, ప్రసాద్, విజయ్, ఉరుకుందప్ప, మారయ్య, శ్రీరాములు, నిరంజన్‌రెడ్డి, జయరాముడు తదితరులు పాల్గొన్నారు



## పాదయాత్రకు వెళ్లే భక్తులకు అల్పాహారం

**హోళగుంద, అక్టోబర్14, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన హోళగుందలోని శ్రీరామనగర్‌లో బసవేశ్వరస్వామి ఆలయంలో కరూర్ నుండి మంత్రాలయానికి పాదయాత్రగా వెళ్లే భక్తులకు కరూర్ గ్రామ పెద్దలు వై.నారాయణరెడ్డి, దేవిరెడ్డి, లోక్‌రెడ్డి, వాసుదేవరెడ్డి, రాఘవేంద్రారెడ్డి, సురేష్‌రెడ్డిలు కలిసి దాదాపుగా 175 మంది భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరూర్‌లోని లక్ష్మినారాయణ గుడి నుండి 175 మంది పాదయాత్రగా వెలుతున్న భక్తులు ప్రశాంతంగా వెళ్లి దేవుడిని దర్శించుకుని సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని వారు ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో పుట్టప్ప, బసవరాజు గౌడ్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## యాగంటిలో వేలాలు వాయిదా

**బనగానపల్లె, అక్టోబర్14, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ప్రముఖ శైవక్షేత్రమైన యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి దేవస్థానం నందు నేడు జరగవలసిన వేలాలు వాయిదా వేసినట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి డి.ఆర్.కె.వి.ప్రసాద్ సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయ ప్రాంగణంలో మంగళవారం నిర్వహించాల్సిన టెంకాయలు అమ్ముకొనుటకు, కొబ్బరిచిప్పలు, తలనీలాలు ప్రోగుచేసుకొనుటకు జరగవలసిన బహిరంగ వేలాలు జిల్లా దేవదాయశాఖ అధికారి ఆదేశాల మేరకు వాయిదా వేస్తున్నట్లు తదుపరి తేది త్వరలో తెలియజేస్తామని ఆలయ ఈవో డిఆర్‌కెవి ప్రసాద్ తెలిపారు.

## శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారికి హారతి పల్లెం వెండి పల్లాల విరాళం

**బనగానపల్లె, అక్టోబర్14, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారి దేవస్థానం నందు సోమవారం చౌడేశ్వరిదేవి అమ్మవారికి హారతి పల్లెం, రెండు పల్లాలు దాతలు ఆలయ అసిస్టెంట్ కమిషనర్ మరియు ఆలయ కార్యనిర్వహణాధికారి జి.కామేశ్వరమ్మ, ఆలయ వేదపండితులు, అర్చకులకు అందజేశారు. ధర్మవరం వాస్తవ్యులు కందికుంట శ్రీనివాసులు వారి కుటుంబ సభ్యులు అమ్మవారికి సుమారు రూ.45,502ల విలువ గల 415.140గ్రాముల బరువు గల హారతి పల్లాన్ని అలాగే నంద్యాల వాస్తవ్యులు తియ్యగూర్ శ్రీకాంత్ కుటుంబ సభ్యులు అమ్మవారికి అర్ధకేజి బరువు గల రెండు వెండి పల్లాలను ఆలయ ఈవో కామేశ్వరమ్మ మరియు ఆలయ మాజీ చైర్మన్ పి.వి.కుమార్‌రెడ్డిలకు అందజేశారు. ఈ మేరకు దాతలచే ఆలయ వేదపండితులు, అర్చకులు అమ్మవారికి కుంకుమార్చనలు, ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేసి దాతలను తగు విధంగా సత్కరించి వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంతోనే అబివృద్ది సాధ్యం



**కోవెలకుంట్ల, అక్టోబరు 14, ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంతోనే పల్లెలు అబివృద్ధి చెంది ప్రగతి బాట పట్టుతాయని తెలుగు దేశం నాయకులు అన్నారు. సోమవారము జిల్లా వ్యాప్తంగా పల్లె పండుగ కార్యక్రమము నిర్వహించారు. అందులో బాగంగా కోవెలకుంట్ల మండలంలోని అమడాల, సౌదరదిన్నె, గుల్లాలపాడు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమాని చేపట్టారు ఇందులో అయా గ్రామాల్లో అగస్టు నెలలో నిర్వహించిన గ్రామ సభలో సూచించిన అబివృద్ది కార్యక్రమాలకు శంకుస్థాపన చేపట్టారు. ఈ కార్యక్రమంలో అమడాల్లో మండల పార్టి అద క్షులు మద్దిలేటి,సౌదరదిన్నెలో రిటైండ్ ప్రదానోపాధ్యాయులు సుబ్బారెడ్డి సర్పంచు మదుసూదనరెడ్డి, గోవిందరెడ్డి, యంపిడిఓ వరప్రసాదరావు, ఈఓపిర్డి ప్రకాశ్‌నాయుడు సెక్రటరీలు అన్వర్‌భాష, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పల్లె పండుగ కార్యక్రమం

**చాగలమర్రి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేట్టిన పల్లె పండుగ కార్యక్రమాన్ని మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుస్సైన్, ఎం.పి.డి.ఓ. మంజులవాణి,సర్పంచులు ఆధవి, మాలిభాష ప్రారంభించారు. సోవారం మండలంలోని చింతలచెరువు, పెద్దవంగలి,చిన్నవంగలి గ్రామాల్లో చేసే రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా వారు మాట్లాడుతు రాష్ట్ర ప్రభుత్వం పలె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగానే గ్రామీణ ఉపాధి హామీ నిధులతో చింతలచెరువు రూ.15లక్షలతో, పెద్దవంగలిలో రూ.15 లక్షలు, సీసీరోడ్లు,డ్రైనేజీలు చేపట్టడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రంలో ఏఈ కొంఆరెడ్డిడ, ఈఓఆర్డీ తాహిర్‌హుస్సేన్, ఏపీవో నిర్ల, టిడిపి నాయకులు చెన్నకేశవరెడ్డి, నారాయణరెడ్డి, రామచంద్రారెడ్డి, ఓబయ్య, పాల షరీఫ్, నరసింహ్మయ్య, సంజీవరెడ్డి, అనిల్‌కుమార్‌రెడ్డి, విఆర్ఓ వెంకట్రామిరెడ్డి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## అహ్మద్‌ఖాన్ జీవిత చరిత్రపై వ్యాసరచన పోటీలు

**నంద్యాల టెక్కె, 14 అక్టోబర్, ప్రభాతవార్త:** అలీఘడ్ ముస్లిం విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్ జీవిత చరిత్రపై ఈనెల 15వ తేది మంగళవారం వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు ఇమామ్‌ల సంఘం జిల్లా అధ్యక్షులు హాఫీజ్ అంజాద్‌బాషా సిద్ధిఖీ తెలిపారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉర్దూ భాషాభివృద్ధికి, ముస్లిం సమాజానికి ఆధునిక విద్యను అందించేందుకు అహ్మద్‌ఖాన్ ఎంతో కృషి చేశారన్నారు. 15వ తేది మంగళవారం ఉదయం 10గంటల నుండి 11గంటల వరకు నంద్యాల మున్సిపల్ బాలికల ఉర్దూ హైస్కూల్‌లో పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 17వ తేది అహ్మద్‌ఖాన్ జయంతి రోజున విజేతలకు మంత్రి ఎన్ఎండీ.ఫరూక్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలుతోపాటు పతకాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఇతర వివరాల కోసం 9059590071 నంబరులో సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. ఈసమావేశంలో కార్యక్రమ కన్వీనర్లు అబ్దుల్ అజీజ్, అంజాద్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

## కొత్తపల్లి ఏపీఓ హరికృష్ణ

**కొత్తపల్లి, అక్టోబర్ 14,ప్రభాతవార్త:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం మండల ఏపీఓగా హరికృష్ణ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏపీఓగా విధులు నిర్వహిస్తున్న షేక్ రేష్మా సాధారణ బదిలీల్లో భాగంగా బనగానపల్లె మండలానికి వెళ్లగా అక్కడ విధులు నిర్వహిస్తున్న హరికృష్ణ కొత్తపల్లి మండలానికి డిప్యూటేషన్‌పై వచ్చారు. మండలంలోని అన్నిగ్రామాల ప్రజలకు అడిగిన వెంటనే పనులు కల్పించేందుకు కృషిచేస్తానన్నారు.

## మెడికల్ కళాశాల కీర్తిప్రతిష్టలు కొనసాగించేలా చదవాలి



**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** కర్నూలు మెడికల్ కళాశాల కీర్తిప్రతిష్టలు కొనసాగించేలా చదవాలని అడిషనల్ డైరెక్టర్ అఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.కే చిట్టి నరసమ్మ అన్నారు. సోమవారం 2024-25 సంవత్సరానికి అడ్మిషన్ తీసుకున్న మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండువారాల ఫౌండేషన్ కోర్సు ప్రారంభించిన సందర్భంగా ఆమె మాట్లాడుతూ అడ్మిషన్ పొందిన విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని, హాజరు శాతం 75 శాతానికి తగ్గకుండా ఉండాలని తెలిపారు. విద్యార్థులకు ఎటువంటి సమస్య ఎదురైన తమ దృష్టికి తీసుకురావాలని సీనియర్ ప్రొఫెసర్ల బృందం వాటిని పరిష్కరిస్తుందన్నారు. సర్వజన వైద్యశాల సూపరింటెండెంట్ డా.సి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ వైద్య విద్య ఎంతో ఉన్నతమైందని ఎంతో మంది సీనియర్ వైద్యులకు వైద్య విద్యను అందించిన కళాశాల కె యం సి అని కళాశాలలో చేరిన ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో మెలగాలని కోరారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.రేణుక, డా.విజయానంద్ బాబు, హాస్టల్ ఇంచార్జీ ప్రొఫెసర్ మాధవి శ్యామలా, అసోసియేట్ ప్రొఫెసర్ సోమశేఖర్ యం ఇ యు కో-ఆర్డినేటర్ డా.సింధియా శుభప్రద, అన్నివిభాగాల, విభాగాధిపతులు, అసోసియేట్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులతో పల్లెలకు పూర్వ వైభవం

**–ఎంపిడిఓ సుహాసినమ్మ**

**వెల్దుర్తి, అక్టోబర్14, ప్రభాతవార్త :** అభివృద్ధి పనులతో పల్లెలకు పూర్వ వైభవం సాధ్యమవుతుందని వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు. మండలంలోని అల్లుగుండు గ్రామంలో సోమవారం పల్లెపండుగ వారోత్సవాల కార్యక్రమంలో ఆమె మండల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ గ్రామంలోని సిసి రోడ్లు,నీటికుంటలు,గోకులం షెడ్లకు,పంట కాలువల పునరుద్దరణ సంబంధించి పనులు చేపడుతున్నామన్నారు. అనంతరం పనుల వివరాల బోర్డును ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బాలమద్ది, శివ, ఇఓఆర్డీ రవికిశోర్, హౌసింగ్ ఏఇ అరవింద్, ఉపాధి హామీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి జనార్థన్, సిబ్బంది, తెదేపా నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కాలపరిమితి చెందిన 13 వాహనాలను "ఈ-వేలం"

**కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** వైద్య మరియు ఆరోగ్యశాఖ కర్నూలు జిల్లా పరిధిలో కాలపరిమితి చెందిన 13 వాహనాలను ఎ.పి కొనుగోలు పోర్టల్ ద్వారా "ఈ-వేలం" ఈనెల 25వ తేది జరుగును. ఈ వేలం ద్వారా 13 వాహనాలు స్క్రాప్ కింద వేలం వేయబడునని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా.ఎల్ భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## అకాల వర్షాలకు రైతులు తగు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

**–ఏవో పవన్ కుమార్..**

**వెలుగోడు, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** వెలుగోడు మండల వ్యాప్తంగా కురుస్తున్న అకాలవర్షాల కారణంగా ప్రధాన పంటలైన వరి, మినుము, మొక్కజొన్న, కూరగాయలు ఇతర పంటల్లో రైతులు సస్యరక్షణ పోషకాల యాజమాన్యంతో పాటు మెలుకువలు పాటిస్తే నష్టనివారించుకోవచ్చని ఏవో పవన్ కుమార్ రైతులకు సూచించారు. వెలుగోడు మండలం లోని కుందకందాల, వెలుగోడు గ్రామంలో క్షేత్రస్థాయిలో పంటపొలాలు ఏవో పవన్‌కుమార్ పరిశీలించారు. వారు మాట్లాడుతూ పంట కోత అనంతరం మొక్కజొన్న ధాన్యాన్ని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తుఫాన్ ప్రభావం తగ్గేంతవరకు రైతులు పంటలు కోయరాదని వర్షాలు తగ్గిన వెంటనే సాధ్యమైనంత త్వరగా అధికంగా ఉన్న మురుగునీటిని బయటకు తీసివేసి మొక్కలు త్వరగా కోలుకోవడానికి ఎకరాకు 40 కిలోల యూరియా వేసుకోవాలి. ఎకరాకు 0.2 శాతం జీన్స్ సరిపెట్టు ఒకలీటరు నీటితో కలిపి పిచికారి చేసుకోవాలి. వర్షాల అనంతరం నెలకొనే వాతావరణ పరిస్థితుల కారణంగా వాటిలో కాండం తొలుచుపురుగు గొట్టపు పరుగులు ఉధృతిపెరిగి పంటలకు తీవ్ర నష్టం జరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు పంటను పరిశీలిస్తు అవసరమగు సస్యరక్షణ చర్యలు తీసుకోవాలని ఏవో కోరారు. ఈకార్య క్రమంలో వ్యవసాయ విస్తరణ సిబ్బంది అప్సర్ అలీ, పలువురు రైతులు పాల్గొన్నారు.



## మాట నిలబెట్టుకున్న మంత్రి నారా లోకేష్

**ఆదోని, అక్టోబరు 14, ప్రభాతవార్త :** యువగళం పాదయాత్రలో ఆదోని నియోజకవర్గంలోని వాల్మీకి సోదరులు అప్పట్లో మంత్రి నారా లోకేష్‌ను కలిసి వాల్మీకులను ఎస్‌టి జాబితాలో చేర్చాలని కోరారు. అప్పుడు మాట ఇచ్చారని అందులో భాగంగానే వాల్మీకి జయంతిని పండుగ దినంగా ప్రకటించారని దీంతో వాల్మీకి కుటుంబ సభ్యుల తరుపున రాష్ట్ర వాల్మీకి సాధికారిక సభ్యుడు రామకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం విలేకర్లతో ఆయన మాట్లాడుతూ నారా వారి కుటుంబం మాట ఇస్తే మాట తప్పరని యువగళంలో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తారన్నారు. వాల్మీకులను ఎస్‌టి జాబితాలో కూడా చేర్చాలని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని కూడా కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని కొనియాడారు.



## మెరుగైన సేవలు అంధించాలి

**చాగలమర్రి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అంధించాలని జిల్లా బీసి కార్పోరేషన్ ఈడి మండల ప్రత్యేక అధికారి జాకీర్ హుస్సైన్ వైద్య సిబ్బందికి సూచించారు. మండలంలోని చింతలచెరువు గ్రామంలో వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ఆయన అకస్మిక తనిఖీ చేశారు. ఈ సంధర్భంగా ప్రభుత్వం అంధించే వైద్య సేవలను సిద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు తెలిపారు. కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ, మంజులవాణి, ఈఓఆర్డీ తాహిర్‌హుసేన్, ఆరోగ్య విస్తరణాధికారి వేంకటేశ్వర్లు, ఎం.ఎల్.హెచ్.పి. చంద్రకళ, ఏఎన్ఎం వేదమణి, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతే దేశ ప్రగతి

**క్రిష్ణగిరి, అక్టోబర్14, ప్రభాతవార్త :** పల్లెల ప్రగతే దేశ ప్రగతి అని మండల యం.పి.డి.ఓ మోహనకుమార్ అన్నారు. సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిదిలోని అమకతాడు గ్రామపంచాయితిలోని అమకతాడు, కర్లకుంట, పుట్లూరు, మాదవపురం గ్రామాల్లో 20లక్షల రూపాయల సి.సి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలు అన్ని రంగాల్లో అభివృద్ధి సాదించిన రోజు దేశ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందన్నారు. గ్రామాల్లో అన్ని రకాల మౌళిక వసతులను కల్పిస్తే వేగంగా అభివృద్ధి చెందుతాయన్నారు. సి.సి రోడ్లు ,డ్రైనేజి కాలువలు ఏర్పాటు చేయడం వలన రహదారుల్లో మురుగునీరు నిలువ ఉండకుండా ఉంటు ందన్నారు. దీని వలన దోమలు వ్యాప్తి చెందకుండా వ్యాదులు ప్రబలకుండా ఉంటుందన్నారు. ప్రజల ఆరోగ్యప్రమాణాలు పెరుగుతాయన్నారు. రహదారులు అభివృద్ధి చెందటం వలన వారి పండించిన రైతు ఉత్పత్తులను మార్కెట్ తరలించడానికి వీలు పడుతుందన్నారు. దీంతో వారి జీవన ప్రమాణాలు మెరుగుపడ తాయన్నారు. ఆర్థికంగా ఆభివృద్ది చెందిన కుటుంబాలు విద్య, వ్యాపార రంగం అన్ని రంగాల్లో ప్రగతి సాదిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితి రాజ్ ఏ.ఇ జాకీర్‌హుస్సేన్, ఉపాది ఏ.పి.ఓ నాగసులోచన, సర్పంచు సర్వేశ్వరి, గ్రామ టి.డి.పి నాయకులు బోయసుదాకర్, మాజీ డీలరు రాముడు, రామాంజినేయులు, కర్లకుంట రామకృష్ణ, జయన్న, పుట్లూరు పుల్లన్న, రాముడు, తదితరులు పాల్గొన్నారు.



## జిల్లా స్థాయి క్రీడలకు విద్యార్థుల ఎంపిక



**చాగలమర్రి, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులు స్కూల్ గేమ్స్‌లోని పలు క్రీడాంశములకు జిల్లాస్థాయికి ఎంపిక అయినట్లుగా ప్రధానోపాధ్యాయుడు కోటయ్య తెలిపారు. ఈ విద్యార్థులు గత నెలలో ఆళ్ళగడ్డ వైపిపిఎం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన నియోజకవర్గ స్థాయి స్కూల్ గేమ్స్ క్రీడా పోటీలందు పాల్గొని తమ ప్రతిభ కనపరిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారన్నారు. ఈ విద్యార్థులు అండర్-17 కబడ్డీనందు చిన్న అండర్ -14 బ్యాడ్మింటిన్ పి.సోహెల్, అండర్-17, వాలీబాల్ నందు శశికిరణ్ అండర్-14, వాలీబాల్ క్రీడాంశంలో షాహిద్, హరినరసింహ్మ అండర్-14 కోకో మహమ్మద్ షాదిక్ అండర్-17, కోకో నందు పి.మాబుషరీఫ్, తిమోతి అండర్ -17, యోగా సాజిద్ అండర్ -14, యోగా అఖిల్‌కుమార్ ఎంపిక అయినట్లుగా పీడి దాదాపీర్ తెలిపారు. వీరంత ఈ నెలలో జరగబోయే జిల్లా స్థాయి ఎంపికలో పాల్గొని రాష్ట్ర స్థాయికి ఎంపిక కావాలని హెచ్.ఎం. రియు ఉపాధ్యాయులు వసతంలక్ష్మి, కళ్యాణి, ప్రవీణకుమారి, దేవముని, ఫ్లోరెన్స్, నిర్మలకుమారి తదితరులు పాల్గొన్నారు.

## రతన్ టాటాకు భారత రత్న పురస్కారం ఇవ్వాలి



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** ప్రపంచ పారిశ్రామిక దిగ్గజం, మానవతా శిఖరం కీర్తి శేషులు రతన్ టాటాకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ఇవ్వాలని అదే ఆయనకు ఘనమైన నివాళి అని అపుస్మా అధ్యక్షులు టి అమీర్ బాషా అన్నారు. సోమవారం స్థానిక ప్రజ్ఞా హైస్కూల్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ ప్రైవేట్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ ఆళ్లగడ్డ నియోజకవర్గం యూనిట్ ఆధ్వర్యంలో రతన్ టాటా చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి ఘనంగా నివాళి అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రతన్ టాటా సేవలను కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రజ్ఞా హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బాషా, ఉపాధ్యాయ బృందం రమేష్, మద్దిలేటి, రాజు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## రాబోయే వర్షాల వల్ల రైతులు జాగ్రత్తలు పాటించాలి

**కర్నూలు విద్య, అక్టోబర్ 14, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్‌యార్డుకు రైతు సోదరులు తీసుకువచ్చే వ్యవసాయ ఉత్పత్తులను వర్షానికి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా కర్నూలు వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ ఒక ప్రకటనలో తెలిపారు. అల్పపీడనం ప్రభావం వల్ల అధిక వర్షాలు ఉన్నందున ఉమ్మడి కర్నూలు జిల్లా రైతులు 14-10-2024 నుండి 17-10-2024 వరుకు తీసుకువచ్చి వ్యవసాయ ఉత్పత్తులను తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా రైతు సోదరులకు తెలిపారు.

## విత్తన శుద్ధి తర్వాతనే రైతుసేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలి

**నంద్యాల టెక్కె, 14 అక్టోబర్, ప్రభాతవార్త:** పప్పుశనగ విత్తనాలను శుద్ధి చేసిన తర్వాతనే రైతు సేవా కేంద్రాల ద్వారా పంపిణీ చేయాలని సీడ్స్ యజమానులను సహాయ వ్యవసాయ సంచాలకులు డి.రాజశేఖర్ ఆదేశించారు. నంద్యాలలోని బాలాజీ సీడ్స్ ప్రాసెసింగ్ యూనిట్‌ను మండల వ్యవసాయ అధికారి ఇ.ప్రసాద రావుతో కలిసి ఏడీఏ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా శనగ విత్తనాలను సరఫరా చేస్తున్న రైతుల వివరాలతో పాటు విత్తన ప్రాసెసింగ్‌ను తనిఖీ చేసి పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఏడీఏ రాజశేఖర్ మాట్లాడుతూ రబీ సీజన్‌కు ప్రభుత్వం ద్వారా సబ్సిడీపై సరఫరా చేస్తున్న పప్పుశనగ విత్తనాల ప్రాసెసింగ్ విధానాన్ని తనిఖీ చేయడం జరిగిందన్నారు. సంబంధిత సీడ్స్ యజమానులు విత్తన శుద్ధిలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని, నాణ్యతలో ఏవైనా తప్పులు జరిగితే విత్తన చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



## పెండింగ్ బకాయిలు వెంటనే చెల్లించాలి

**ఆదోని, అక్టోబరు 14, ప్రభాతవార్త**

ఉద్యోగ ఉపాధ్యాయులకు కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న బకాయిలను వెంటనే చెల్లించాలని ఎస్‌టియు ఆదోని పట్టణ శాఖ అధ్యక్షులు కె రవి డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక నెహ్రూమెమోరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వీస్ మొత్తం ఉద్యోగులు దాచుకున్న డబ్బు నుంచి పిఎఫ్ లోన్లు, ఏపిజిఎల్ఐ, ఫైనల్ పేమెంట్స్, సంపాదిత సెలవులు పెట్టిన వారికి నగదు మంజూరు చేయాలన్నారు. మెడికల్ బిల్స్ అన్ని ఎన్‌క్యాస్ చేయడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని న్యాయబద్ధంగా తమకు రావాల్సిన బకాయిలను అత్యవసరాలకు అందకుండ ఏళ్ల తరబడి పెండింగ్‌లో పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. ఎస్‌టియు సీనియర్ నాయకులు లాక్యానాయక్, రాష్ట్ర సహాధ్యక్షులు నాగరాజులు మాట్లాడుతూ ఉద్యోగ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు 30శాతం ఐఆర్ ప్రకటించాలని, మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఎస్‌టియు రాష్ట్ర పురపాలక కన్వీనర్ వీరచంద్ర యాదవ్, సీనియర్ నాయకులు ప్రహ్లాద, సుధాకర్ బాబు, ఖలీల్, జుబీర్, ప్రసాద్, విజయ్, ఉరుకుందప్ప, మారయ్య, శ్రీరాములు, నిరంజన్‌రెడ్డి, జయరాముడు తదితరులు పాల్గొన్నారు.



# వాలీబాల్ టోర్నమెంట్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు

**: ఆత్మకూరు అర్బన్ సీఐ ఓబులేష్,రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి, ప్రముఖ వైద్యులు మన్సూర్ భాష**



**ఆత్మకూరు అక్టోబర్ 14 ప్రభాతవార్త** గత రెండు రోజుల నుండి పట్టణంలో రాష్ట్ర స్థాయి ఆహ్వాన వాలీబాల్ క్రీడలను స్పోర్ట్స్ క్లబ్ చైర్మన్ పస్పిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన వాలీబాల్ క్రీడలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించేందుకు ముఖ్య అతిథులుగా ఆత్మకూరు అర్బన్ సిఐ ఓబులేష్ రూరల్ సీఐ సురేష్ కుమార్ రెడ్డి ప్రముఖ వైద్యులు మన్సూర్ భాష తో పాటు పలువురు హాజరయ్యారు మొదటి రోజు బాలికలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రెండో రోజు బాలురు క్రీడలలో గెలుపొందిన క్రీడాకారులకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా నగదు బహుమతిని అందజేశారు సోమవారం ఇండోర్ స్టేడియంలో జరిగిన వాలీబాల్ క్రీడలలో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి టిడిపి మండల అధ్యక్షుడు శివప్రసాద్ రెడ్డి రూ.7000, బాలుర క్రీడాకారులకు అందజేశారు, మహిళా క్రీడాకారులకు మొదటి బహుమతి డాక్టర్ మన్సూర్ భాష 7 వేల రూపాయలు నగదు ను అందజేశారు, వీరితోపాటు క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రేడియం నూర్, మోటార్స్ షఫీవుల, బహుమతులను అందించేందుకు ఆర్థిక సహకారం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథులు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గం ఆత్మకూరు పురపాలక సంఘంలోని క్రీడా చరిత్రలో మొట్టమొదటిసారి స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో మహిళా క్రీడాకారులతో వాలీబాల్ క్రీడలను నిర్వహించి పలువురికి ఆదర్శంగా నిలిచారని అన్నారు. చదువుతోపాటు క్రీడలను ప్రోత్సహించే విధంగా ప్రతి ఒక్కరు దాతలు ముందుకు రావాలని వివరించారు. అనంతరం ముఖ్య అతిథులను శాలువాలతో పూలదండలతో సన్మానించారు ఈ కార్యక్రమంలో వాలీబాల్ కోచ్ రైల్వే కృష్ణ యాదవ్, ఇంటర్నేషనల్ వాలీబాల్ కోచ్ నక్క శ్రీనివాసులు, అస్గర్, స్పోర్ట్స్ క్లబ్ కమిటీ సభ్యులు జునైద్ భాష, ఆసిఫ్ బేగ్, స్టార్ మున్నా, మరియు క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# గురువు కుటుంబానికి ఆర్థిక సహాయం

**-రూ.1లక్ష ఆర్థిక సహాయం**



**గోనెగండ్ల అక్టోబరు 14 ప్రభాతవార్త :** మండల పరిధిలోని అలువాల గ్రామంలో ఇటీవల గుండెపోటుతో మృతి చెందిన ప్రవేట్ ఉపాధ్యాయుడు కుమ్మరి బడేసాహెబ్ కుటుంబానికి ఆయన దగ్గర చదువుకున్న పూర్వవిద్యార్థులు రూ.ఒక లక్ష ఆర్థిక సహాయం అందజేశారు. సోమవారం గ్రామంలోని బడేసాహెబ్ దగ్గర చదువుకున్న పూర్వవిద్యార్థులు విరాళాలు చేకరించి మృతుని భార్య లక్ష్మి కుటుంబసభ్యులు సరస్వతి, పార్వతి,రాముడలకు రూ.ఒక లక్ష అందజేశారు.గురువు కుటుంబాన్ని అన్ని విధాల అదుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భాషా,కురువ శ్రీనివాసులు,బాణాల కాశీంవలి, ప్రతాప్,బాషా,నూర్అహ్మద్,మహబుబ్‌బాషా,లక్ష్మన్న, కుమ్మరి వెంకటేష్,గిడ్డయ్య,ఈరన్న,కోటేష్,చిన్న బడేసా,పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలి

**- ఎంపిడిఓ వరలక్ష్మి**

**హాలహర్వి, అక్టోబర్14, ప్రభాతవార్త;** సర్పంచులు గ్రామాల అభివృద్ధి కోసం కృషి చేయాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. పల్లెపండగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని విరుపాపురం, బిలేహాల్ గ్రామాల్లో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పల్లెపండగ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక నిధులు మంజూరు చేసిందని ఆమె తెలపారు. ఈ నిధుల ద్వారా గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రెయినేజీ కాలువలు, తాగునీటి సమస్య తదితర అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామాల అభివృద్ధిలో సర్పంచులు కీలక పాత్ర పోషించాలన్నారు. అనంతరం గ్రామాల్లో పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిలేహాల్, విరుపాపురం గ్రామాల సర్పంచులు ఉలిగప్ప, మోకా మల్లి, ఎంపీటీసీ ప్రభాకర్, పంచాయతీ కార్యదర్శులు నిరంజన్‌కుమార్, మంజునాథ్ తదితరులు పాల్గొన్నారు.

# బెలుంశింగవరం గ్రామంలో పల్లె పండుగ



**కొలిమిగుండ్ల, అక్టోబర్14, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని బెలుం శింగవరం గ్రామంలో ఎంపిడివో ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. గ్రామాల అభివృద్ధే పల్లె పండుగ ధ్యేయమని ఎంపిడివో ప్రసాదరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు మరియు టీడీపీ నాయకులు శీలం నాగేశ్వరెడ్డి, కైప వెంకటేశ్వరరెడ్డి మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# లక్కీలో .. ఆశావహులకు నీరాశే ...!

**- లాటరీ పద్దతిలో దుఖాణాల కేటాయింపు - ఫలించిన సిండికేట్ల వ్యూహం**

**కోడుమూరు,అక్టోబర్ 14, ప్రభాతవార్త :** కోడుమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో నిర్ణయించిన 14 మద్యం దుఖాణాలకు సోమవారం జిల్లా పరిషత్ కార్యాలయంలో జరిగిన దుఖాణాల కేటాయింపు ప్రక్రియను జిల్లా స్థాయి ఉన్నతాధికారుల పర్యవేక్షణలో సాగింది. దుఖాణాల కేటాయింపును లాటరీ పద్దతిలో నిర్వహించిన దుఖాణాల ఎంపిక కార్యక్రమంపై దుఖాణాలకు ధరఖాస్తు చేసుకున్న ఆశావహుల ఆశలు ఆవిరైయ్యాయి. కూటమి ప్రభుత్వం మద్యం దుఖాణాలకు ఎలాంటి ఒత్తిడిలు,ఆదిపత్య రాజకీయాలకు తావు లేకుండా అందరకీ ధరఖాస్తు చేసుకునేందుకు అవకాశం కల్పించడంతో ఎక్సైజ్ పరిధిలో ఉన్న 14 దుఖాణాలకు 510 ధరఖాస్తులను నమోదు చేసుకున్న విషయం తెలిసిందే. అయితే లక్కీ డ్రాలో ఆశావహులు కన్న కలలు ఆవిరయ్యాయి. గత ఐదేళ్ల కిందట ఉన్న ప్రైవేటు మద్యం పాలసీనే ప్రస్తుత కూటమి ప్రభుత్వంతో మళ్లీ పాత పద్దతినే తెరపైకీ తీసుకురావడంతో మద్యం దుఖాణాలపై ఆశావహులంతా ఎన్నో ఆశలు పెట్టుకున్నారు. దీంతోనే ఈ నెల 1వ తేది నుంచి 11వ తేది వరకు సాగిన దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఆశావహులు స్వచ్ఛంధంగా పోటా పోటీగా ధరఖాస్తు చేసుకున్నారు. వీటిపై ఆశలు పెట్టుకున్న వారందరికీ నేడు జరిగిన లక్కీ డిప్‌లో తీవ్ర విచారానికి గురిచేసిందని పలువురు ఆశావహులు నిరాశను వ్యక్తం చేశారు. ప్రభుత్వ నుంచి ధరాఖాస్తులకు పూర్తి స్వేఛ్చను కల్పించినా సిండికేట్ల వ్యూహాల వల్ల తమకు దుఖాణాలు దక్కలేదన్నారు.

కోడుమూరు మద్యం దుఖాణాలను దక్కించుకున్న వాటి వివరాలు : కోడుమూరు ఎక్సైజ్ సర్కిల్ పరిధిలో ఏర్పాటు చేసిన 14 మద్యం దుఖాణాలకు అధికారులు నిర్వహించిన లక్కీ డ్రాలో మద్యం దుఖాణాలను కేటాయించారు. వీటిలో గూడూరులో ఉన్న మూడు మద్యం దుఖాణాలకు ఇ.సోమనాథ్‌గౌడ్,సంగాల మధు,కె.నాగలాపురం మద్యం దుఖాణాన్ని లక్ష్మీదేవిలు దక్కించుకున్నారు. అలాగే కోడుమూరులో ఉన్న ఐదు మద్యం దుఖాణాలను లక్ష్మీదేవి,వి.నరేష్,సాయిరాజేంద్ర,కురువ వెంకటేశ్వరమ్మ,కె.యి మల్లికార్జున గౌడ్,సి.బెళగల్ మండలంలో ఏర్పాటు చేసిన రెండు మద్యం దుఖాణాలు మధుసూదన్‌రెడ్డి,వెంకట్రామిరెడ్డి,క్రిష్ణగిరిలో విశ్వనాథ్‌గౌడ్,వెల్దుర్తిలోని మూడు మద్యం దుఖాణాలను దిలీప్ కుమార్‌రెడ్డి,బి.వెంకటేష్,ఎన్.వెంకటక్రిష్ణలు దక్కించుకున్నట్లు కోడుమూరు ఎక్సైజ్ సి.ఐ మంజుల తెలిపారు. డ్రాలో దక్కించుకున్న మద్యం దుఖాణాలను ఈ నెల 16 తేది నుంచి ప్రైవేట్ దుఖాణాల అమ్మకాల ప్రక్రియను ప్రారంభిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.

# వైన్‌షాప్‌లు దక్కించుకుంది వీరే

**కొలిమిగుండ్ల, అక్టోబర్14, ప్రభాతవార్త:** ప్రభుత్వం నూతన మద్యం పాలసీలో భాగంగా ప్రైవేట్ వ్యక్తులకు వైన్‌షాప్‌ల నిర్వహణ బాధ్యతను అప్పగించిన విషయం విదితమే. ఈ మేరకు ప్రభుత్వం నిర్ణయించిన మేరకు డబ్బు చెల్లించి దరఖాస్తులు చేసుకున్న దరఖాస్తుదారులకు సోమవారం నంద్యాల కలెక్టరేట్ సెంటినరీ హాల్‌లో లాటరీ తీశారు. ఈ మేరకు మండల కేంద్రమైన కొలిమిగుండ్ల, బెలుం, అంకిరెడ్డిపల్లె గ్రామాల్లో వైన్‌షాప్‌లు నిర్వహించేందుకు నిర్వహించిన లాటరీలో బెలుం గ్రామానికి సంబంధించిన 63వ షాప్ గోపిశెట్టి మాధవ దక్కించుకున్నారు. అలాగే కొలిమిగుండ్లలోని 64వ షాప్ రవిప్రకాష్‌రెడ్డి దక్కించుకున్నారు. అంకిరెడ్డిపల్లె సంబంధించి 65వ షాప్‌ను గువ్వల శ్రీనివాసరెడ్డి దక్కించుకున్నారు. దీంతో షాప్‌లు దక్కిన వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

# డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**-హెచ్ కైరవాడిలో డెంగ్యూ కేసు నమోదు**



**గోనెగండ్ల అక్టోబరు 14 ప్రభాతవార్త :** డెంగ్యూ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆదోని డివిజన్ మలేరియా అధికారి సాయిబాబా అన్నారు.సోమవారం హెచ్ కైరవాడి గ్రామంలోని బీసీ కాలనీలో ఆరేళ్ల పిల్లాడికి డె ంగ్యూ వ్యాధి సోకినట్లు జిల్లా అధికారులు తెలిపారని సాయిబాబా తెలిపారు.ఆయన తో పాటు మండల వైద్యధికారులు హెచ్ కైరవాడి గ్రామంలో పర్యటించారు.వీదుల్లో ఉన్న మురుగునీటిని తొలిగించాలని ఆదేశాలు జారీ చేశారు.వైద్యశిభిరలను ఏర్పాటు చేశారు.రోగులకు జ్వరం,దగ్గు,జలుబు,ఇతర వ్యాధులు ఉన్న వారికి ఉచితంగా మందులు అందజేశారు.దోమలు పెరగడం ద్వార మలేరియా,డెంగూ ్య,చికెన్‌గూన్యా వ్యాధులు ప్రభలుతాయని ఆయన అన్నారు.గత 20 రోజులలో మండలంలోని హెచ్ కైరవాడి, చిన్నమరివీడు,వేముగోడు గ్రామాలలో ఐదు డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయి. దీంతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తమైంది.వైద్య సిబ్బంది సోమవారం నీరు నిలువ ఉన్న చోట అయిల్‌బాయిల్,ఎంఎల్ అయిల్ స్ప్రెయింగ్ చేయించారు.డెంగ్యూ వ్యాధి సోకిన వారి ఇండ్లలో దోమలు ప్రభలకుండా మందును పిచికారి చేశారు.అలాగే వీధిలోని వారికి రక్త పరీక్షలు నిర్వహించారు.అలాగే వ్యాధి గ్రస్తులు ఇండ్ల పరిసరాలలో దోమలు ప్రభలకుండా పెరిత్రియం ద్రావణంను పిచికారి చేయించారు.గ్రామంలోని పలు వీదులలో ముగురునీరు నిలువ ఉన్న ప్రాంతంలో దోమలు నివారణ మందును పిచికారి చేశారు.గ్రామంలో ఎవరైనా అనారోగ్యం ఉన్నట్లు తెలిస్తే వెంటనే గోనెగండ్ల ప్రభుత్వ ఆసుపత్రి కి రావాలని వైద్యసిబ్బంది గ్రామస్థులకు సూచించారు.ప్రతి ఇంటికి ఆశా వర్కర్లు వెళ్లి లార్వా పరీక్షలు నిర్వహించాలన్నారు.ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ పరమేష్,హనుమంతు,ఏఎన్ఎంలు,వైద్యసిబ్బంది,ఆశా వర్కర్లు,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల సామార్థ్యాలను పరిక్షించిన మండల ప్రత్యేక అధికారి పరమేశ్వరి



**పగిడ్యాల, అక్టోబరు 14,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సంకిరేణిపల్లె గ్రామంలో సోమవారం పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా స్థానిక ప్రాథమిక పాఠశాలను మండల ప్రత్యేక అధికారి శ్రీమతి పరమేశ్వరి, మండల అభివృద్ధి అధికారి సుమిత్రమ్మ సందర్శించారు. మండల ప్రత్యే ్యక అధికారి శ్రీమతి పరమేశ్వరి పాఠశాలలోని విద్యార్థులను ఒక్కొక్కరి సామార్థ్యాలను పరిశీక్షించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయలును ఎంతమంది విద్యార్థులు పాఠశాలకు హాజరవుతున్నారు.అని ప్రత్యేక అధికారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి -1, పి.సుభాన్, యర్రం మురళీమోహన్‌రెడ్డి, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, ఎపిఓ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్, మండల స్థాయి అధికారులుసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సబ్ కలెక్టర్‌ను కలిసిన హొళగుంద తహాశీల్దార్



**ఆదోని,అక్టోబరు 14,ప్రభాతవార్త :** పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ చాంబర్ నందు సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను హొళగుంద నూతన తహాశీల్దార్ కె సతీష్ కుమార్ మర్యాద పూర్వకంగా కలిశారు. హొళగుంద తహాశీల్దార్‌గా నూతనంగా బాధ్యతలు తీసుకోవడంతో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్కను అందచేసినట్లు తెలిపారు.

# ఘనంగా గ్యార్మీ వేడుకలు



**పత్తికొండ,అక్టోబరు 14,ప్రభాతవార్త :** పట్టణంలోని ముస్లిం కాలనీ,మడ్డిగేరి,బండిగేరిలో గ్యార్మీ వేడుకలు ఘనంగా ముస్లిం సోదరులు నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ ఎంపిపి నాగరత్నమ్మ,మాజీ కెడిసిసి బ్యాంక్ వైస్ చైర్మన్ రామచంద్రరెడ్డిలు హాజరయ్యారు. వీరికి వార్డుమెంబర్లు పాలభాష, బండి మస్తాన్,గుండు మొహమ్మద్‌లు ఘనస్వాగతం పలికారు. దస్తగిరయ్యస్వామి జెండా కట్ట వద్ద ప్రత్యేక ఫాతేహాల్ నిర్వహించి గ్యార్మీ వేడుకలు ప్రారంభించారు. ఈ వేడుకల్లో అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# సంకిరేణిపల్లెలో పల్లె పండుగలో బాగంగా అభివృద్ధి కార్యాక్రమాలకు శంఖుస్థాపన



**పగిడ్యాల, అక్టోబరు 14,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలం సంకిరేణిపల్లె గ్రామంలో సోమవారం పల్లె పండుగ వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలకు శంఖుస్థాపన లు చేపట్టారు. సిసిరోడ్ల నిర్మాణాలు చేపట్టేందుకు భూమిపూజ కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి శ్రీమతి పరమేశ్వరి, మండల అభివృద్ధి అధికారి శ్రీమతి సుమిత్రమ్మ, మండల విస్తరణాధికారి బిఎల్ నాగేంద్రయ్య, మండల విద్యాశాఖాధికారి -1, పి.సుభాన్, మండల విద్యాశాఖాధికారి -2, యర్రం మురళీమోహన్‌రెడ్డి, ఎపిఓ మద్దిలేటి, పంచాయతీ కార్యదర్శివెంకటేష్, మండల స్థాయి అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది, మండల టిడిపి నాయకులు బొగ్గుల దామోదరరెడ్డి,గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ఎంపిఎల్ క్రికెట్ టోర్నమెంట్



**మద్దికెర,అక్టోబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలోని మాదిగ ప్రీమియర్ లీగ్(ఎంపిఎల్) క్రికెట్ టోర్నమెంట్‌ను దసరా పండుగను పురస్కరించుకుని గత నాలుగు రోజుల నుండి నిర్వహించడం జరిగింది. మాదిగ యువతలో క్రీడల యొక్క నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు గత 19సం॥ల నుండి ఈ టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందని ఆర్గనైజర్లు తెలిపారు. కుల,మతాలకు అతీతంగా యువకుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ మ్యాచ్‌లు నిర్వహించడం జరుగుతుందని కాలనీ పెద్దలు తెలిపారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు.

# పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులకు భూమి పూజ



**నందికొట్కూరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త:** పల్లెలు అభివృద్ధి చెందేందుకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం అట్టహాసంగా ప్రారంభమైంది. సోమవారం మండల పరిధిలోని కోనేటమ్మపల్లె గ్రామంలో జరిగిన కార్యక్రానికి నియోజకవర్గం ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ముఖ్య అతిథిగా పాల్గొని సీసీ రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు నియోజకవర్గంలో అన్ని గ్రామాలలో దశల వారిగా అభివృద్ధి పనులు చేపుతామన్నారు. గత ప్రభుత్వం నిర్వాహకం వలన గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని, సర్పంచ్‌ల వ్యవస్థను నిర్వీర్యం చేశారన్నారు. రాష్ట్ర ముఖ్యంత్రి నారా చంద్రబాబునాయుడు అభివృద్ధే ధ్యేయంగా కృషి చేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దామోదర్‌రెడ్డి, యం.పి.డి.ఓ. సుబ్రమణ్యం శర్మ, ఈఓఆర్డీ, వివిధ శాఖల అధికారులు, స్తానిక నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య కళాశాల పనులను వెంటనే పున:ప్రారంభించాలి



**ఆదోని,అక్టోబరు 14,ప్రభాతవార్త** ఆదోనిలో నిర్మిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను వెంటనే పున:ప్రారంభించాలని విద్యార్థి జెఏసి నాయకులు ఎమ్మెల్యే పార్థసారథిని కోరారు. సోమవారం విద్యార్థి,యువజన సంఘాల ఆద్వర్యంలో నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ పార్థసారథిని కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ వైద్య కళాశాల పనులు అర్థాంతరంగా ఆగిపోవడం వలన ఈ ఏడాది ప్రారంభం కావాల్సిన అడ్మిషన్లు నిలిచిపోయాయన్నారు. పనులు పూర్తయితే పశ్చిమ ప్రాంత నియోజకవర్గ ప్రజలకు మెరుగైన వైద్యం అందుతుందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాల పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.

# గోవిందమ్మకు న్యాయం చేయాలని దళిత సంఘాలు ర్యాలీ..



**పెద్దకడుబూరు,అక్టోబరు 14,ప్రభాతవార్త :** పెద్దకడుబూరు మండల పరిధిలో కల్లుకుంట గ్రామానికి చెందిన దళిత మహిళ గోవిందమ్మపై దాడి చేసిన అసలైన దోషులను అరెస్టు చేసి గోవిందమ్మకు న్యాయం చేయాలని దళిత, ప్రజాసంఘాలు, బిఎస్పి, వైసిపి,కాంగ్రెస్ పార్టీల ఆద్వర్యంలో సోమవారం మండల కేంద్రమైన పెద్దకడుబూరులో భారీ ర్యాలీ చేపట్టారు. అనంతరం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా దళిత,రాజకీయ,ప్రజాసంఘాల నాయకులు లక్ష్మినారాయణ,ముక్కరన్న,ఆనంద్‌రాజు, మాల నరసన్న,అర్లప్ప,సామేల్‌లు మాట్లాడుతూ గోవిందమ్మ కొడుకు బిసి అమ్మాయిని ప్రేమించి పెళ్లి చేసుకున్నందుకు ఎలాంటి తప్పు చేయని గోవిందమ్మను వివస్త్రను చేసి దారుణంగా దాడి చేసిన నింధితులను ఇప్పటివరకు ఎందుకు అరెస్టు చేయడం లేదని ప్రశ్నించారు. న్యాయం చేయాలని బాధితురాలు గోవిందమ్మ వారంరోజులుగా నిరాహార దీక్ష చేసి ఆరోగ్యం క్షీణించినా జిల్లా కలెక్టర్,ఎస్పి కానీ స్పందించకపోవడం దారుణమన్నారు. బిసిలపై దాడులు చేస్తే ఒక న్యాయం..ఎస్‌సిలపై దాడులు చేస్తే ఒక న్యాయమా..అని ఉన్నతాధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా జిల్లా ఎస్పి స్పందించి దాడికి పాల్పడిన అసలైన వారిని తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భారీఎత్తున ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థి,ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాబోయే వర్షాలు కారణంగా రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలి



**నందికొట్కూరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త:** వాతావరణ శాఖ ద్వారా తెలిసిన సమాచారం మేరకు ఈ నెల 16వ తేదీ వరకు వర్షాలు వచ్చే సూచన ఉందని తెలిపారు కాబట్టి రైతులు తమ పంటలను కాపాడుకునేందుకు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవశాయశాఖ అధికారి పి.షేక్‌షావలి తెలిపారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు వరి పంటకు వర్షాలు ఎక్కువ అయితే పొలాలలో నీరు నిలబడకుండా బయటికి పంపాలి, వీలైనంత వరకు ప్రస్తుతం పైపాటి ఎరువులు వేయకూడదని, అవసరమైతే వర్షాలు అనంతరం వేసుకోవాలని, వేరుశనగ పంట కోతలు పూర్తి అయివుంటే వేరుశనగ కాయలు తడడవకుండా టార్పాలిన్‌తో కప్పి ఉంచాలని, పత్తి పంటకు పత్తితీతలు చివరి దశలో ఉన్నాయి కాబట్టి ఈ చివరి తీతను వాయిదా వేసుకోవాలి లేదా త్వరగా చివరి తీత పూర్తి చేసుకొని తీసుకున్న పత్తి వర్షంలో తడవకుండా కాపాడాలి, పప్పు శెనగ వీలైనంత వరకు పప్పు శనగను వర్షాలు తగ్గిన తర్వాత విత్తుకుంటే మంచిదని, అక్టోబర్ 15 తరువాత విత్తుకుంటే మంచిది, కంది పంట ప్రస్తుతం మొగ్గ నుండి పూత దశలో ఉందనికాబట్టి వర్షాలు ఎక్కువ అయితే, పొలాలలో నీరు నిలబడితే పొలం గట్లను తెంచి నీటిని బయటికి పంపాలని, లేక పోతే వేను కుళ్ళు, ఎండు తెగులు ఆశించే అవకాశాలు ఉన్నాయని కావున రైతులు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ తెలిపారు.

# జగన్ పాలనలో పల్లెలను పట్టించుకోలేదు..!

**:- గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యం..**

**:- టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి**



**పెద్దకడుబూరు,అక్టోబరు 14,ప్రభాతవార్త :** గత ఐదేళ్ల జగన్ పాలనలో పల్లెలను అసలు పట్టించుకోలేదని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాల అభివృద్ధికి వేలకోట్ల నిధులు విడుదల చేయడం జరిగిందని గ్రామాల అభివృద్ధే కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి అన్నారు. సోమవారం జాలవాడి,కంబలదిన్నె గ్రామాల్లో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్బంగా సిసిరోడ్లు,డ్రైనేజీలకు భూమిపూజ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి సంక్షేమం,అభివృద్ధి రెండు కళ్లుగా భావిస్తుందని రాష్ట్రంలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేయాలని సిఎం చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. పల్లెలు అభివృద్ధి చెందినప్పుడే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన గుర్తుచేశారు. ఎన్ఆర్ఈజిఎస్ నిధుల ద్వారా గ్రామాల్లో ఆయా కాలనీల్లో సిసిరోడ్లు,డ్రైనేజీలు,మట్టిరోడ్లు వేయడం జరుగుతుందని పనుల్లో నాణ్యత లోపించకుండ తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు,తహాశీల్దార్ శ్రీనాథ్,ఎంపిడిఓ జయరాముడు,టిడిపి మండల నాయకులు ఏసేపు,విజయ్‌కుమార్,అంజి,బిజెపి నాయకులు పురుషోత్తం,జనసేన నాయకులు గణేష్,జాలవాడి టిడిపి నాయకులు ముక్కన్న,కమ్మగిరి,వెంకన్న,మునిస్వామి,కంబలదిన్నె టిడిపి నాయకులు భీమరాయుడు,తాయన్న,మారెప్ప,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# వృధాగా నీటి కుళాయిల నిర్మాణం



**మద్దికెర,అక్టోబరు 14,ప్రభాతవార్త :** మండల కేంద్రమైన మద్దికెరలో జగనన్న కాలనీ నందు నీటి కుళాయిల నిర్మాణం వృధాగా చేపట్టడం జరిగింది. ఇంటి నిర్మాణంలో బేస్‌మట్టం కలిగినటువంటి ప్రతి ఇంటికి జల్‌జీవన్ మిషన్ కింద కుళాయిలు ఏర్పాటు చేయడం జరిగింది తప్ప ఇప్పటివరకు నీరు వదిలిన దాఖలాలు లేవని ప్రజలు,లబ్దిదారులు మండిపడుతున్నారు. కేంద్రప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా వేల కోట్లు వెచ్చించి ప్రతి ఇంటికి తాగునీరు అందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసినప్పటికీ మండలంలో తూతూమంత్రంగా కుళాయిలు ఏర్పాటు చేసి నీరు వదలకపోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అక్కడ ఇప్పటికే కొంతమంది జీవనం కొనసాగిస్తున్నప్పటికీ నీరు సరిగా రావడం లేదని ప్రభాతవార్తకు తెలిపారు. ఎలాంటి నిర్మాణాలు చేపట్టకపోయినప్పటికీ జేఎంఎం కింద కుళాయిలు ఏర్పాటు చేసినప్పటికీ ఎలాంటి లాభం లేదని కాలనీవాసులు వాపోయారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని కాలనీకి నీరు వదలాలని వారు కోరారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్మీకి జయంతి..



**ఆదోని,అక్టోబరు 14,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో జరుపుకోవాలని ఆదేశాలు జారీ చేయడంతో అందులో భాగంగా సోమవారం ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం (ఏపివిబిఎస్) తరుపున జిల్లా,పట్టణ,గ్రామీణ ప్రభుత్వ కార్యాలయాల్లో ఈసారి వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించాలని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్‌కి వినతిపత్రం అందచేశారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో వాల్మీకి జయంతిని ఘనంగా నిర్వహించే విధంగా చూడాలని జిల్లా కార్యదర్శి పరమేష్,రాజు,మండల ఉపాధ్యక్షులు ఈరన్న,మండల కార్యదర్శి వీరాంజనేయులు, పట్టణ కార్యదర్శి వీరారెడ్డి,హనుమంతరెడ్డి,నాగరాజు తదితరులు సబ్ కలెక్టర్‌ను కోరారు.

# 16న జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్

**దేవనకొండ,అక్టోబరు 14,ప్రభాతవార్త**

ఈ నెల 15న శ్రీశ్రీశ్రీ జగద్గురు శ్రీ దస్తగిరి స్వాముల వారి ఉరుసు సందర్బంగా ఈ నెల 16,17వ తేదీల్లో జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు ఆర్గనైజర్లు ఖాసింవలి,రఫి,మైబులు సోమవారం తెలిపారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ జిల్లాస్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో పాల్గొనే జట్లు ఈ నెల 15వ తేదీ మంగళవారం సాయంత్రంలోపు ఎంట్రీ ఫీజు రూ.500లు చెల్లించి తమ జట్ల పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి బహుమతి రూ.15,016లు దాతలు దస్తగిరి,లింగన్న,ఖాజా,వీరేష్, నరసింహుడు,వెంకటరాముడు,రెండో బహుమతి రూ.10,016లు దాతలు కె రాజు,కె ఈరన్న,మూడో బహుమతి రూ.5016లు దాతలు ఎం సుభోష్ అందచేయనున్నారు. మ్యాచ్ ప్రారంభానికి గంట ముందే రావాలన్నారు. అంపైర్ నిర్ణయమే తుది నిర్ణయమన్నారు. ఒక జట్టులో ఆడిన క్రీడాకారుడు మరొక జట్టులో ఆడకూడదన్నారు. టోర్నమెంట్ పట్ల నిర్ణయాలు తీసుకునే పూర్తి బాధ్యత ఆర్గనైజర్స్,కమిటీ సభ్యులదేనన్నారు. మరిన్ని వివరాలకు 8688070442,9908332330, 6300211011సంప్రదించాలన్నారు.

# ట్రూ ఆఫ్ చాఆర్జీలు రద్దు చేయాలి




**నందికొట్కూరు,అక్టోబర్ 14,ప్రభాతవార్త:** వినియోగదారులపై ఇంధన సర్దుబాటు ట్రూ ఆఫ్ చార్జీలను వెంటనే రద్దు చేయాలని సిపిఎం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం స్తానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాయకులు ఎం.నాగేశ్వర్‌రావు, పి.పక్కీర్‌సాహెబ్, గోపాలక్రిష్ణ మాట్లాడుతు గత వైసిపి ప్రభుత్వం విధ్యుత్ చార్జీలను భారీగా పెంచిందని భాధుడే భాదుడడు పేరుతతో ప్రతిపక్షంలో ఉంగా టిడిపి విమర్శించిందన్నారు. ఐ.యస్.జగన్‌మోహాన్‌రెడ్డి బాధుడు పోయి ఇప్పుడు కూటమి ఉమ్మడిగా బాధుడు మొదలు పెట్టిందని వారు తెలిపారు. ట్రూ ఆఫ్ సర్దుబాటు పేరుతో రూ.20 కోట్ల భారాన్ని ప్రజలపై వేయడాన్ని సిపియం తీవ్రంగా వ్యతిరేస్తూoదన్నారు. ఎప్పుడో వాడిన ఇధ్యుత్‌కు ఇప్పుడు బిల్లులు చెల్లించాలన్న ఇప్పుడు మళ్ళీ కట్టాల్సిందేనన్న ట్రూ ఆఫ్ పద్దతిని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ 18న అన్ని విధ్యుత్ కార్యాలయాల వద్ద జరుగు ధర్నాను వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు పిలుపు నిచ్చారు.

# వైభవంగా శ్రీ మాళమల్లేశ్వర స్వామి.. రథోత్సవం..!

- పెద్దసంఖ్యలో తరలివచ్చిన భక్తులు

ఆలూరు,అక్టోబరు 14,ప్రభాతవార్త
ఈ నెల 7వ తేదీ నుండి ప్రారంభమైన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల్లో భాగంగా సోమవారం సాయంత్రం జరిగిన శ్రీ మాలమల్లేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం అశేష భక్తజనుల మద్య అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా దేవరగట్టు ఆలయ కమిటీ సభ్యులు మల్లన్నగౌడ్,తిమ్మప్ప,డెక్యానాయక్‌ల ఆద్వర్యంలో ఉదయాన్నే సింహాసన దేవాలయంలో కొలువైన శ్రీ మాళమల్లేశ్వర ఉత్సవమూర్తులకు వేదపండితుల మంత్రోచ్చరణల మద్య ప్రత్యేకపూజలు నిర్వహించారు. సాయంత్రం వ్రతాంగ హోమం ప్రత్యేక పూజలు నిర్వహించి రథాన్ని ఎదురు బసవన్న గుడి వరకు లాగారు. రథాన్ని లాగడానికి భక్తులు,యువకులు పెద్దసంఖ్యలో తరలివచ్చి పోటీపడ్డారు. రథోత్సవం కార్యక్రమం సందర్భంగా ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండ డిఎస్పీ వెంకటరామయ్య ఆద్వర్యంలో ఆలూరు సిఐ శ్రీనివాసనాయక్,హొళగుంద ఎస్ఐ బాలనరసింహులు భారీ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార ్యక్రమానికి ఆంధ్ర రాష్ట్రంలోని గొరవయ్యలే కాక కర్ణాటక రాష్ట్రంలోని గొరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి పిల్లనగోవి ఊదుతూ భక్తులను విశేషంగా ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో నెరణికి,నెరణికి తాండ,కొత్తపేట గ్రామస్తులు పెద్దసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



**నేడే గొరవయ్యల ఆటలు..ఇనుప గొలుసు తెంపుట..:** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్దిగాంచిన దేవరగట్టు శ్రీ మాళమల్లేశ్వర స్వామి బన్ని ఉత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం సింహాసన దేవాలయ ఆవరణలో గొరవయ్యల ఆటలు,ఇనుప గొలుసు తెంపు కార్యక్రమం జరుగనుంది. ఈ కార్యక్రమాలను ఎంతో భక్తిశ్రద్దలతో నిర్వహిస్తారు. ఈ కార్యక్రమాన్ని తిలకించడానికి అన్ని రాష్ట్రాల నుండి పెద్దసంఖ్యలో భక్తులు తరలిరానున్నారు. అలాగే గొరవయ్యల ఆటల సందర్భంగా ఆంధ్ర,కర్ణాటక రాష్ట్రంలోని గొరవయ్యలు పెద్దసంఖ్యలో తరలివచ్చి సోమవారం రాత్రి దేవరగట్టుకు చేరుకున్నారు. బన్ని ఉత్సవాల సందర్భంగా దేవరగట్టులో ఉన్న ఆలయాలన్నీ విద్యుత్ దీపాలతో అందంగా ముస్తాబు చేశారు.

# ఆరు నెలల బాబుకు.. కిడ్నిలో రాళ్లు..!

- లక్ష మందిలో పది మందికి ఇలాంటి సమస్య
- ఆంధ్రప్రదేశ్‌లో ఇలా జరగడం ఇదే తొలిసారి
- పెద్దపరిమాణంలో రాళ్ళతో అగిపోయిన మూత్రం
- ఎండోస్కోపిక్ విధానంలో తొలగించిన కిమ్స్ వైద్యులు

కర్నూలు హాస్పిటల్, అక్టోబర్ 14, ప్రభాతవార్త:
చిన్న పిల్లలకు అవయవాలు చాల చిన్నగా ఉంటాయి. అందులో ఆరు నెలల పిల్లలంటే అత్యంత సున్నితమైన అవయవాలు కలిగి ఉంటారు. కానీ ఆ సమయంలో కిడ్నిలో రాళ్ల ఏర్పడడం అంటే చాల ఇబ్బందికరమైన పరిస్థితి. అలాంటి రెండు కిడ్నిల్లో ను రెండేసి రాళ్లు అవి పెద్ద పరిమాణంలో ఏర్పడడం ఆ బాబుకు మూత్ర విసర్జన అగిపోయి పొట్ట ఉబ్బిపోయింది. ఇంత చిన్నవయసులో రెండు కిడ్నిల్లో రెండేసి రాళ్ల ఏర్పడడం ఏపీలో ఇదే తొలిసారి. లక్షమందిలో కేవలం పది మందికే ఇలాంటి సమస్య తలెత్తుతుంది. ఆ బాబుకు ఎండోస్కోపిక్ విధానంలో మొత్తం రాళ్ళను తొలగించి కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు ఊరట కల్పించారు. వివరాలను ఆసుపత్రికి చెందిన సీనియర్ కన్సల్టెంట్ యూరాలజిస్టు ఆండ్రాలజిస్టు, లాప్రోస్కోపిక్, ట్రాన్స్‌ప్లాంట్ సర్జన్ డా.మనోజ్ కుమార్ తెలిపారు. ఆరునెలల బాబుకు మూత్రవిసర్జన కాకపోవడంతో బాబు తల్లి, మేనమామ కలిసి ఆసుపత్రికి తీసుకువచ్చారు. బాబు తండ్రి సైన్యంలో పనిచేస్తుండడంతో వారిద్దరు వచ్చారు. బాబును పరీక్షించగా రెండు కిడ్నిల్లో రాళ్లు ఏర్పడి అప్పటికే దాదాపు కిడ్ని ఫెయిల్యూర్ పరిస్థితి ఏర్పడింది. దాంతో ముందుగా స్టెంట్‌లు అమర్చాం. దాని వల్ల కిడ్నిలు మళ్లీ మాములు స్థితికి చేరుకున్నాయి. ఎడమవైపు కిడ్నిలో 11 మిల్లిమీటర్ల 9 మిల్లిమీటర్ల, 7 మిల్లిమీటర్ల చొప్పున రాళ్ల ఉన్నాయి. నిజానికి ఇవి పెద్దవయసువారిలో ఏర్పడినా పెద్ద రాళ్ళనే చెప్పాలి. ముందుగా ఒకవైపు కిడ్నికి ఒకసారి, రెండోవైపు కిడ్నికి రెండోసారి ఎండోస్కోపిక్ పద్ధతిలో కుట్లు లేకుండా లేజర్ ద్వారా ముఖ్యమైన అవయవాలకు గాయాలు కాకుండా అత్యంత జాగ్రత్తగా రాళ్ల తొలగించాం. ఇప్పుడు స్టంట్‌లు కూడ తొలగించాం. పెద్దవయసు వారికంటే చిన్నపిల్లల కిడ్నిల్లో రాళ్లు మళ్లీ మళ్లీ ఏర్పడే అవకాశం ఉంటుంది. ఈపరీక్షలను బట్టి చూసి అవసరమైతే కొన్ని మందులు వాడాలి. ఇంత చిన్నవయసు పిల్లలకు రాళ్లు ఏర్పడడం చాల అరుదు. అందులో ఏడు నెలల వసులో రెండు కిడ్నిలకు శస్త్రచికిత్సలు చేసి రాళ్ల తొలగించడం కూడ అత్యంత అరుదు. కర్నూలు కిమ్స్ అసుపత్రిలో ఉన్న అత్యాధునిక సదుపాయాలు అనుభవజ్ఞులైన నిపుణుల కారణంగానే ఇలాంటివి కూడ చేయగలుగుతున్నాం అని డా.మనోజ్‌కుమార్ వివరించారు.




## శ్రీశైల మల్లన్నకు సోమవారం సేవలు



శ్రీశైలంప్రాజెక్టు,అకో ్టబర్14,ప్రభాతవార్త
శ్రీశైలక్షేత్రంలో భ్రమరాంబ మల్లికార్జున స్వామివార్లకు సోమవాం సేవలను శాస్త్రోక్తంగా నిర్వహించారు.రాత్రి ఉభయదేవాలయ ప్రాంగణంలోని పురాతన మండపంలో సా ్వమిఅమ్మవార్ల ఉత్సవ మూర్తులకు సహస్రదీపార్చన జరిపారు.ముందుగా ఉత్సవరులకు ప్రత్యేక అర్చనలు,హరతి పూజలు జరిపి తదుపరి వెయ్యి దీపాలు వెలిగించి దీపార్చన నిర్వహించారు.అనంతరం ఉభయదేవాలయ ప్రాంగణంలో స్వామిఅమ్మవార్లకు వెండిరథోత్సవ సేవ జరిపారు. మల్లన్నకు అత్యంత ప్రీతికరమైన రోజుగా భావించే సోమవారం స్వామిఅమ్మవార్లకు శాస్త్రబద్దంగా దీపార్చన, వెండిరథసేవలు నిర్వహించడం ఆనవాయితి.ఈ కార్యక్రమంలో దేవస్థానం ఆధికారులు, అర్చకస్వాములు,వేద,ఆగమ పండింతులు పాల్గోనా ్నరు.

## రూ.40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ : ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, అక్టోబర్ 14, ప్రభాతవార్త:**
ఆళ్లగడ్డ మండలంలోని అహోబిలంలో రూ.40 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ భూమిపూజ చేశారు. సోమవారం అహోబిలం పల్లెపండుగ గ్రామవారోత ్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియ మాట్లాడుతూ రాష్ట్రమంతటా నిర్వహించే పల్లెపండుగ కార్యక్రమం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అదేశాల ప్రకారం అన్నిగ్రామాల్లో రోడ్లు, కాల్వలులేనిచోట్ల నిర్మాణాల కోసం మండలానికి రూ.2.5 కోట్ల నిధులు 15వ ఫైనాన్స్ కింద గ్రామాలకు రావడం జరిగింద న్నారు. గత ఐదు సంవత ్సరాలుగా గ్రామాల్లో రోడ్లు, కాల్వలు లేక ఎంతో ఇబ్బందులు పడ్డారని సర్పంచ్‌ల ఖాతాల్లో డబ్బులు కూడ కొట్టేసిన దౌర్భాగ్యమైన పాలనను చూశామన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటుతో మనకు మంచిరోజులు వచ్చాయని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బాటలో నడవబోతుందన్నారు. అనంతరం బాచిపల్లెలో పల్లెపండుగ గ్రామ వారోత ్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్య క్రమంలో టిడిపి నాయకులు, హౌసింగ్ పిడి వెంకటసుబ్బయ్య, డిఈపిఆర్ నరసింహుడు, ఎంపీడిఓ హనీఫ్‌ఖాన్, ఎఈపిఆర్ కామాల్ సాహెబ్, ఏపీఓ గణేష్ మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శి నరసింహుడు, ఉపాధి సిబ్బంది, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

## పల్లెల ప్రగతితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యం..!



దేవనకొండ,అక్టోబరు 14,ప్రభాతవార్త
పల్లెల ప్రగతితోనే రాష్ట్ర ప్రగతి సాధ్యమని ఆలూరు టిడిపి ఇంచార్జ వీరభద్రగౌడ్ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా సోమవారం మండలంలోని దేవనకొండ,కుంకనూరు గ్రామాల్లో ఆయన పర్యటించి ఆయా గ్రామాల్లో రూ.10లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. ఆయా గ్రామాల సర్పంచ్‌లు రంగలక్ష్మి,ఈరమ్మల అధ్యక్షతన సమావేశాల్లో ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వీధివీధిన సిసిరోడ్డు వేస్తామని తెలియజేశారు. జిల్లాలో వెనుకబడిన ఆలూరు నియోజకవర్గ అభివృద్ధికి అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ముఖ్యమంత్రి భరోసా ఇవ్వడం జరిగిందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పత్తికొండ ఆర్డీఓ భరత్ నాయక్,స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు,తహశీల్దార్ లోకేశ్వరయ్య, ఎంపిడిఓ గౌరీదేవి,ఈఓఆర్‌డి సూర్యనారాయణ, ఆలూరు జనసేన ఇంచార్జ తెర్నేకల్ వెంకప్ప,టిడిపి నాయకులు బడిగింజల రంగన్న,ఈదుల దేవరబండ సుభాన్,ఆలూరు తెలుగు యువత అధ్యక్షుడు రాజాసాబ్,నాయకులు మాల బండ్లయ్య,సుభాన్,బిజెపి నాయకులు రవి,బొల్లెద్దుల కిరణ్‌కుమార్,జనసేన పార్టీ నాయకులు నందు,జగదీష్ పాల్గొన్నారు.

## బారీ వర్షాల నేపథ్యంలో జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు

: కమాండ్ కంట్రోల్ రూమ్ పోన్ నెంబర్లు 08514 - 293903, 08514-293908

నంద్యాల, అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి



బంగాళాఖాతములో ఏర్పడిన అల్పపీడన కారణంగా జిల్లా వ్యాప్తంగా బారీ వర్షాలు కురుస్తున్నందున కలెక్టరేట్‌లో జిల్లా కమాండ్ కంక్రటోల్ రూమ్ ఏర్పాటు చేశామని కలెక్టరు రాజకుమారి సోమవారము ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లా కమాండ్ కంట్రోల్ రూమ్ పోన్ నెంబర్లు 08514-293903, 08514-293908ను ఏర్పాటు చేశామని 24గంటల పాటు మూడు షిఫ్ట్‌లలో సిబ్బంది అందుబాటులోఉంటారని కలెక్టరు చెప్పారు.వరా ్షల నేపథ్యంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా అదికారులు స్థానికంగా నివాసముండి అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సంబందిత అదికారులకు అదేశాలు జారీ చేశారు. వాతావరణ శాక హెచ్చరికలు జారీ చేసిన నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో నివసించే ప్రజలను అప్రమత్తం చేయాలని అమె సూచించారు. గ్రామల్లో ఉన్న మట్టి మిద్దెలు సంక్షేమ వసతి గృహాలు పాఠశాల భవనాలపై ప్రత్యేక దృష్టి సారించిఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని కలెక్టరు సూచించారు.

## వైకాపా పాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థ నిర్వీర్యం- ఎమ్మెల్యే



జూపాడుబంగ్లా, అక్టోబర్ 14, ప్రభాతవార్త
వైకాపా పాలనలో రాష్ట్రంలోని పంచాయితీ సర్పంచ్‌ల హక్కులను కాలరాస్తూ, నిధులను పక్కదారి పట్టించి వ్యవస్థను నిర్వీర్యం చేసిందని నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య అన్నారు.జూపాడుబంగ్లా మండలంలోని తాటిపాడు గ్రామంలో సోమవారం పల్లెపండుగ- పంచాయితీ వారోత్సవాలు నిర్వహించారు. ఐదేళ్ల తరువాత చేపడుతున్న సిసి రోడ్ల భూమి పూజను ఎమ్యేల్యే ఓ పండుగలా ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ కూటమి పాలనలో పంచాయితీరాజ్ వ్యవస్థకు జవసత్వాలు చేకూర్చే దిశగా సిఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం,పంచాయితీ రాజ్ మంత్రి పవన్‌కళ్యాలు ప్రణాళికలు రూపొందించారన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధి పదజకం సూర్ప్రిర్తిని దెబ్బతీయడంతోపాటు మెటీరియల్ నిధులు వాడుకోవడంలో విఫలమైందన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం సిమెంట్ రోడ్లు, డ్రైయిన్లతోపాటు పలు సాగు, తాగునీటి వనరులకు కల్పనకు ఈ నిధులు సద్వినియోగం చేసుకుందని గుర్తుచేశారు. కూటమి ప్రభుత్వం గ్రామాల అభివ ృద్దే లక్ష్యంగా పల్లె పండుగ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. తాటిపాడు గ్రామంలో రూ.30 లక్షల వ్యయంతో సిసి రోడ్లు నిర్మించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెశషల్ డిప్యూటీ కలెక్టర్ సుధారాణి. మండల ప్రత్యేకాధికారి రాజు, తహశీల్ధార్ చంద్రశేఖర్ నాయక్, ఎంపిడిఓ గోపిక ృష్ణ, ఐసిడిఎస్ అదనపు సిడిపిఓ మంగవల్లి, ఇంజనీర్లు బశీర్,నాగేంద్ర, ఏఓ క ృష్ణారెడ్డి, బిజెపి రాశ్రష్ట కౌన్సిల్ సభ్యులు చల్లా దామోదర రెడ్డి, టిడిపి మండల కన్వీనర్లు కడియం వెంకటేశ్వర్ల యాదవ్, పలుచాని మహేశ్వరరెడ్డి, జనసేన నాయకులు నల్లమల రవి ,సర్పంచులు వంగల లక్ష్మిదేవి, బాలమద్దిలేటి, మాజీ కోఆప్షన్ సభ్యులు మహబూబ్ ఉశేన్, శివరామిరెడ్డి, వీరారెడ్డి, క ృష్ణారెడ్డి, లక్ష్మణగౌడ్, జంగాల పెద్దన్న, దేవసాయం తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజల ఆకలిని తీర్చనున్న.. అన్న క్యాంటిన్



నంద్యాల, అక్టోబరు 14,ప్రబాతవార్తప్రతినిధి
రాష్ట్రంలో ఎంతో మంది పేదలు అర్దఆకలితో అలమటిస్తున్న తరుణంలో మా ముఖ ్యమంత్రి మా ప్రభుత్వం అ నార్థుల ఆకలి కేకలు తీర్చడానికిఈ అన్న క్యాంటిన్‌లు ప్రారంబిస్తున్నామని రాష్ట న్యాయ శాఖ మంత్రి యన్‌యండి ఫరూక్ అన్నారు సోమవారము సాం త్రము పట్టణంలోని శ్రీనివాస నగర్ పంప్‌హౌస్ నందు 600కెయల ఈయల్‌యస్‌అర్‌కు భూమి పూజ కార్యక్రమంతో పాటు అర్టిసి బస్సులను ప్రారంబించిన అనంతరము ప్రభుత్వ ఆసుపత్రి వద్ద నున్న అన్న క్యాంటిన్‌అను కలెక్ ్టరు రాజకుమారితో కలిసి ప్రారంబించారు. అక్కడ వండిన బోజనాలు కలెక్టరు మంత్రి బుజించారు. ఈసందర్బముగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో మంది పేదలు ఒక్క పూట బోజనముతో సరిపెట్టుకుని జీవితాలు గడుపుతున్నారని అలాంటి వారికి రెండు పూజల తక్కువ కేవలము రూ 5 రూపాయలకే కడుపునిండా బోజనము ఏర్పాటు చేస్తున్న ఘనత మా ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పారు.

## యస్‌అర్‌బిసి కాలువలో యువతి గల్లంతు

నంద్యాల,అక్టోబరు 14,ప్రభాతవార్తప్రతినిధి
నంద్యాల జిల్లా పాణ్యంలోని యస్‌అర్‌బిసి కాలువలో స్నానమును దిగిన యువతి నీటి ప్రవాహములో కొట్టుకుని పోయింది.గూడూరుమండల చనుగొండ్ల గ్రామానికి చెందిన వెన్నెల(20)కుటుంబ సభ్యులతో పాటు రేణుగుంట కు వెల్లి స్వగ్రామానికి తిరిగి వస్తుండగా అదివారము ఉదయం పాణ్యం వద్ద యస్‌అర్‌బిసి కాలువలో స్నానము చేసేందుకు దిగింది. దీనితో నీటి ప్రవాహం అదికముగా ఉండడముతో కొట్టుకుని పోయినట్లు పాణ్యం యస్ఐ అశోక్ తెలిపారు. యువతి కోసం గాలిస్తున్నట్లు చెప్పారు.

## కూటమి ప్రభుత్వంలో రాష్ట్రం అగ్రగామిగా ఎదుగుతుంది..

- ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్



**పత్తికొండ,అక్టోబరు 14,ప్రభాతవార్త :** కూటమి ప్రభుత్వంలో ఆంధ్ర రాష్ట్రం అగ్రగామిగా ఎదుగుతుందని ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ అన్నారు. సోమవారం మండలంలోని చక్రాల,దూదేకొండ గ్రామాల్లో మరియు పట్టణంలోని షాదీఖాన రోడ్డు నందు పల్లెపండుగ కార్యక్రమం నిర్వహించారు. అలాగే చక్కరాళ్ల,దూదేకొండ,పత్తికొండ నందు దాదాపు రూ.30లక్షల సిసిరోడ్డుకు ఎమ్మెల్యే కెఈ శ్యాంకుమార్ భూమిపూజ చేశారు. అలాగే చక్రాల గ్రామంలో జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలను తనిఖీ చేశారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేయాలని ఉపాధ్యాయులకు తెలియజేశారు. విద్యార్థులతో పాటు డిజిటల్ క్లాసులను వీక్షించారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి చేస్తుందన్నారు. వైసిపి ప్రభుత్వం గ్రామాలకు నిధులు ఇవ్వకపోగా కేంద్రం ఇచ్చిన నిధులు కూడా దోచేశారన్నారు.కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల కాలంలోనే సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్‌ల ఆద్వర్యంలో గ్రామాలు అభివృద్ధి పథంలో దూసుకుపోతున్నాయ న్నారు. నియోజకవర్గ పరిధిలో ప్రతిగ్రామంలో సిసిరోడ్డు నిర్మాణాలు, జలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కొళాయిలు ఏర్పాటు చేస్తామన్నారు.

## తుంగభద్ర జలాశయానికి కొనసాగుతున్న వరద



**హాలహర్వి, అక్టోబర్14, ప్రభాతవార్త;** ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాలకు తాగునీరు, సాగునీరు అందించే తుంగభద్ర జలాశయానికి నీటి ప్రవాహం కొనసాగుతోంది. సోమవారం 84,141 క్యూసెక్కుల నీరు వచ్చిందని డ్యాం అధికారులు తెలిపారు. ప్రస్తుతం జలాశయం 101.65 టీఎంసీల నీరు నిల్వ ఉందని వెల్లడించారు. జలాశయం నుంచి వివిధ కాలువలకు 88,148 క్యూసెక్కుల నీరు విడుదల చేస్తున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు.

## గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం




**బనగానపల్లె, అక్టోబర్14, ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం రాష్ట్ర వా ్యప్తంగా ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండలంలోని పసుపల, పెద్దరాజుపాలెం, గులాంఅలియాబాద్, చెర్లోకొత్తూరు గ్రామాల్లో నిర్వహించినట్లు ఎంపిడివో రమణ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిడివో రమణ మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేసినట్లు ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధ్యే ధ్యేయంగా ప్రభుత్వం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల్లో ఏమైనా సమస ్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే పల్లెపండుగ కార్యక్రమంలో పరిష్కరిస్తామని ఆయన తెలియజేశారు. అలాగే మంగళవారం మండలంలోని అప్పలాపురం, టంగుటూరు గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ రమణ, మగ్బుల్, పంచాయతీ కార్యదర్శులు వేదావతి, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో రేష్మా, పసుపల టీడీపీ నాయకుడు బాలనాయుడు, పెద్దరాజుపాలెం టీడీపీ నాయకుడు భూషన్న, గులాంఅలియాబాద్‌లో నరసింహులు, హుస్సే న్‌వలి, చెర్లోకొత్తూరు టీడీపీ నాయకుడు బాబయ్య, మద్దిలేటిస్వామి, చెర్లోకొత్తూరు చెన్నపురెడ్డి, బాషా, చెర్లోకొత్తూరు జయరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిప్పంటించుకుని యువకుడు ఆత్మహత్యాయత్నం..

పెద్దకడుబూరు,అక్టోబరు 14,ప్రభాతవార్త



మండల పరిధిలో కంబల దిన్నె గ్రామానికి చెందిన గులెప్ప అనే యువకుడు కుటుంబ కలహాలతో సోమవారం జాలవాడి గ్రామ సచివాలయం సమీపంలో ఒంటిపై పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకుని ఆత్మహత్యయత్నానికి పాల్పడా ్డడు. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మంటల్లో తీవ్రంగా కాలిపోయిన యువకుడిని 108అంబులెన్స్‌లో ఎమ్మిగనూరు ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. యువకుడి బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## పేదవాడి కడుపు నింపాలి.. కడుపు కొట్టకూడదు : ఎమ్మెల్యే

నందికొట్కూరుటౌన్, అక్టోబర్ 14, ప్రభాతవార్త :
పేదవాడి కడుపు నింపాలి కానీ కడుపు కొట్టకూడదని నందికొట్కూరు నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్తా జయసూర్య అన్నారు. సోమవారం మున్సిపాలిటీ పరిధిలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటిన్‌ను ఎమ్మెల్యే గిత్తా జయసూర్య ప్రారంభించారు. ఈ సందర్బంగా జయసూర్య మాట్లాడుతూ రెక్కాడితేగానీ డొక్కాడని కార్మికులకు, చిరు వ్యాపారులకు, అటో డ్రైవర్ల కోసం నాడు తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు నామమాత్రపు ధరలకే పేదల కడుపు నింపేందుకు రాష్ట్రంలో అన్న క్యాంటిన్‌లను ఏర్పాటు చేశారని, అయితే గత వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ పథకాన్ని రద్దు చేసి పేదల కడుపు కొట్టిందన్నారు. తమకు అధికారం వచ్చిందని ఈ పథకాన్ని నాటి సీఎం జగన్మోహన్‌రెడ్డి రద్దు చేయడంతో పేదలు అర్ధాకలితో అలమటించారన్నారు. పేదల కడుపు నింపే ఇలాంటి పథకాన్ని రద్దు చేయకుండా ఏదైనా పేరు మార్చి కొనసాగించి ఉన్నా బాగుండేదన్నారు. ప్రజల అలోచనా స్థాయి పెరిగిందని, తమ బతుకుల్లో వెలుగులు నింపుతారని కొండంతా అశతో ఓట్లు ఓసి గెలిపిస్తారని, అలాంటి వారిని విస్మరించి ప్రజల కడుపు కొట్టే పనులు చేస్తే సరైన సమయంలో ఎలాంటి శిక్ష వేస్తారనేది వైసీపీ నాయకులకు బాగా అర్థమై ఉంటుందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రంలో అన్ని చోట్ల మళ్లీ అన్న క్యాంటిన్‌లను ఏర్పాటు చేయడం పట్ల ప్రజలు హర్షిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బేబి, మున్సిపల్ వైస్ చైర్మన్ రబ్బాని, కౌన్సిలర్లు జాకీర్‌బాష, భాస్కరరెడ్డి, మిడుతూరు మండల తెదేపా కన్వీనర్ కాతా రమేష్‌రెడ్డి, పగిడ్యాల కన్వీనర్ పలుచాని మహేశ్వరరెడ్డి, తెదేపా నాయకులు లాయర్ జాకీర్, ముర్తుజావలి, దేశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

